



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 170 | ది. 9-9-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 170 | Date : 9-9-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |




నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ




Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi Proprietor

9397317951 Cell: 9515348320 GST : 36AHXPY3131E1ZX

NANDINI MEMENTOS

Corporate Gifting & Printing Services

Specialists in Medals*Gift Items*Shalls



E.mail- nandinimementos2@gmail.com

Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 170 | ది. 9-9-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 170 | Date : 9-9-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# ఎన్డీఏ వర్సెస్ ఇండియా రెడీ..

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎవరి బలమెంత?



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే మంగళవారం నిర్వహించనున్న ఎన్నిక సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు సమాచారం. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి స్థానానికి ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఉపరాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు వేసే వెసులుబాటు ఉంటుంది. అధికార ఎన్డీఏకు పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ ఎన్నిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. విపక్ష అభ్యర్థి పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని ప్రచారం చేయడంతో ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఎన్నికలో ఎన్డీఏ వర్సెస్ ఇండియా కూటముల బలాబలాలు ఎంత, విజయం ఎవరిని వరించడానికి ఎక్కువ అవకాశం ఉందనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**391 మెజార్టీ మార్క్‌ను దాటేది ఎవరూ..** ఉపరాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనే మొత్తం ఎలక్టోర్ల సంఖ్య 781. లోక్‌సభ 542, రాజ్యసభలో 239 సభ్యులు ఉన్నారు. ఈ ఎన్నికలో పాల్గొనే లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడి ఓటు విలువ ఒకటిగానే పరిగణిస్తారు. ఈ ఎన్నికలో మెజార్టీ మార్కు 391. మీకు తెలుసా ఇప్పటికే అధికార ఎన్డీఏ కూటమికి 422 సభ్యుల బలముంది. దీంతో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపు ఖాయంగానే కనిపిస్తోంది. విపక్షాల ఇండియా కూటమికి 311 మంది బలముంది. ఇతరులు 45 మంది ఉన్నారు. వీరితో సహా కొన్ని పార్టీలు మద్దతిచ్చినా విపక్ష అభ్యర్థి విజయానికి దూరంగానే కనిపిస్తున్నారు. ఇప్పటికే వైఎస్సార్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడంతో ఎన్డీఏకు మెజార్టీ పెరిగే అవకాశం ఉంది. దీంతో విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ఆలోచించి ఓటు వేయాలని ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఆయన ప్రచారం ఎంత వరకు ఫలితం ఇస్తుందనేది మంగళవారం తేలనుంది.

**ఈ పార్టీల దారి ఎటు..** విపక్షాల అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు ఆన్‌ఆద్మీ (10 మంది ఎంపీలు) ప్రకటించినప్పటికీ.. ఎంపీ స్వాతి మాలివాల్ ఆ పార్టీతో సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో ఆమె ఎవరికి ఓటు వేస్తారనే దానిపై స్పష్టత లేదు. మరోవైపు ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) తాజాగా ప్రకటించింది. దీంతో ఈ పార్టీకి చెందిన నలుగురు సభ్యులు ఓటింగ్లో పాల్గొనే అవకాశం లేదు. బిజు జనతాదళ్ (బి జె డి)కు ఏడుగురు ఎంపీలున్న ఈ ఎన్నికకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. శిరోమణి అకాలీదళ్, జోరమ్ పీపుల్స్ మూమెంట్ (మిజోరం) వంటి పార్టీలకు ఒక్కో సభ్యులున్నారు. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీ సభ్యులు ఎన్డీఏ వర్సెస్ ఇండియా పోటీలో ఎవరి పక్షంలో ఉంటారనే రేపటి వరకు వేడి చూడాలి.

# రాష్ట్రానికి సమృద్ధిగా యూరియా సరఫరా

- ఏపీలో 80 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
- యూరియా సరఫరాపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్లో మాట్లాడిన సీఎం
- కాకినాడ పోర్టుకు వచ్చిన నౌకలో 7 రేక్ ల యూరియా కేటాయింపు
- రబీ సీజన్ కు కూడా ముందస్తు ప్రణాళిక చేయాలన్న ముఖ్యమంత్రి
- యూరియా సరఫరా,ఉల్లి కొనుగోళ్లు, తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితులపై, ఆర్టీజీఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష
- సీఎం కృషితో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనపు కేటాయింపు
- రాష్ట్రంలో యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతోనూ సీఎం టెలికాన్ఫరెన్స్
- యూరియాతో పాటు వివిధ అంశాలపై మొత్తం 5 గంటల పాటు అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి
- ప్రభుత్వం అందించే పౌర సేవలపై సంతృప్త స్థాయిపై ప్రతీ వారం సమీక్ష చేస్తానన్న సీఎం



**అమరావతి,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల్లోనూ ఎరువులు సమృద్ధిగా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. పంపిణీలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని అధికారులకు సీఎం సూచనలు జారీ చేశారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలో ఎరువుల సరఫరా, ఉల్లి కొనుగోళ్లు, తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితులు, కాఫీ పంటలకు సోకిన తెగులు తదితర అంశాలపై సుదీర్ఘంగా మూడు గంటలపాటు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు ఎక్కడా యూరియా సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. మరో పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తుందని అన్నారు. ఆర్టీజీఎస్ నుంచి అధికారులతో సమీక్ష నిర్వహిస్తూనే రాష్ట్రానికి మరింత ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడారు. ఇవాళ కాకినాడ తీరానికి చేరుకున్న నౌకలోని 7 రేక్‌ల యూరియాను ఏపీకి కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి తక్షణమే రాష్ట్రానికి ఆ యూరియాను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రానికి అదనంగా మరో 50 వేల మెట్రిక్ టన్నుల కేటాయించినట్లైంది. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటి నుంచే యూరియా సరఫరా ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు ఎరువుల పంపిణీకి సంబంధించి భరోసా ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులు, కౌలు రైతులు ఎరువులు దొరకవనే ఆందోళనతో ఒకేసారి కొనుగోలు చేయకుండా.. నిల్వచేసి పెట్టుకోకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. అలాగే అనవసరపు కొనుగోళ్లపైనా దృష్టి పెట్టాలని సీఎం పేర్కొన్నారు. నిత్యావసర సరకుల జాబితాలో ఉన్న ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా నియంత్రించాలని సీఎం స్పష్టం చేశారు. కొందరు కావాలనే రాజకీయ దురుద్దేశాలతో చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేందుకు జరుగుతున్న ఈ తరహా ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. అధిక మోతాదులో ఎరువుల వినియోగంపై రైతులను చైతన్య పరిచేలా కార్యక్రమాలను, ప్రచారాన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించిన రైతులకు ప్రోత్సాహకంగా సబ్సీడీని రైతుల ఖాతాల్లోకి జమ చేసే పథకంపైనా దృష్టి పెట్టి విస్తృత ప్రచారం చేయాలన్నారు.

**ఉల్లి కొనుగోళ్లు- నిల్వలపై దృష్టి పెట్టండి..** కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు మద్దతు ధరపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఉల్లి క్వింటాలుకు రూ.1200 ధర తగ్గకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరైనా ఆ ధరకంటే తక్కువకు అమ్ముకుంటే ఆ మేరకు ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఉల్లి పంట ఉత్పత్తి అంచనాల మేరకు నిల్వ చేసేందుకు గోదాములు, కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లతో పాటు మార్కెట్ కు కూడా తరలించాలని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా కోడుమూరులో పురుగు మందు డబ్బాతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ ఘటనలో డ్రామా ఆడిన వారిపై విచారణ చేస్తున్నామని అధికారులు తెలిపారు. పంటను కనీస మార్కెట్ తేకుండానే పురుగుమందు తాగినట్టుగా డ్రామా చేసిన వ్యవహారంపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు అరకులో కాఫీ పంటకు సోకిన కాయతొలుచు పురుగు తెగులుపైనా తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే తెగులు సోకిన 60 ఎకరాల్లో పంట తొలగించామని మరో 20 ఎకరాల్లో తొలగింపు ప్రక్రియ జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. అలాగే తురకపాలెం గ్రామంలో తలెత్తిన ఆరోగ్య పరిస్థితిపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ వ్యాధికి మూలం ఎక్కడుందన్న అంశాన్ని గుర్తించాలని ఆదేశించారు. దీన్ని కేస్ స్టడీగా తీసుకుని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**పౌర సేవల్లో సంతృప్త స్థాయికే ప్రాధాన్యత..** ప్రభుత్వ విభాగాలు అందించే వివిధ పౌరసేవల్లో సంతృప్త స్థాయిపై ఇక ప్రతీవారం సమీక్షిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్, ఆర్టీసీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఇలా వేర్వేరు శాఖల్లో అందిస్తున్న సేవలపై ఇంకా సంతృప్త స్థాయి పెరగాలని సీఎం పేర్కొన్నారు. ప్రజల నుంచి వ్యక్తం అయ్యే అభిప్రాయాలను డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు. కొన్ని చోట్ల రాజకీయ కారణాల వల్ల కూడా ప్రజల సంతృప్త స్థాయిపై ప్రభావం చూపుతోందని సీఎం అన్నారు.

# మూసీ ప్రక్షాళన తోనే హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది: రేవంత్ రెడ్డి

- ఉస్మాన్ సాగర్ వద్ద గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, మెయిన్ 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన
- నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఈ పథకం తీసుకువచ్చామన్న ముఖ్యమంత్రి
- సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకు వెళతామని వ్యాఖ్య



**హైదరాబాద్,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమవడంతో పాటు, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య కూడా తీరుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా ఉస్మాన్ సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారని ఆయన గుర్తుచేశారు. తాగునీటి సమస్యల పరిష్కారం కోసం పీజేఆర్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన స్మరించుకున్నారు. రూ. 7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్యలు ఎదురైనా సమన్వయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ పథకాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రిని కలుస్తానని తెలిపారు.

# కమర్షియల్ టాక్స్, మైనింగ్ శాఖల రాబడుల్లో పెరుగుదల


- ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** కమర్షియల్ టాక్స్ శాఖలో 4.7%, మైన్స్ శాఖలో 18.6 శాతం పెరుగుదల కనిపిస్తున్నది ఇతర శాఖల్లో ఆదాయ సమీకరణలో వెనుకబాటు కనిపిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఆదాయ వనరుల సమీకరణ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ పూడిక తీత పనులతో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది, ఇసుక ద్వారా రాష్ట్రానికి ఆదాయం సమకూరుతుందనీ మంత్రి ఉత్తమ్ వివరించారు. మొదట ఒక ప్రాజెక్టులో పూడికతీత కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకం పనులను పూర్తిగా ట్రైబల్ ఏజెన్సీల ద్వారా నిర్వహించాలని మంత్రులు సూచించారు. గిరిజనులకు యంత్ర సామాగ్రి అందుబాటులో ఉండదు ఈ నేపథ్యంలో ఐటీడీఏలోని ఇంజనీరింగ్ విభాగం యంత్ర సామాగ్రి సహాయం అందించాలని మంత్రులు సూచించారు. దీని ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు మూడు వారాల్లో విధి విధానాలు రూపొందించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, కమర్షియల్ ట్యాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మైన్స్ డైరెక్టర్ శశాంక, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ

## రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ లకు స్థానచలనం



## టీటీడీ నూతన ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ నియామకం

## పలువురు అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగింత

**అమరావతి,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఈఓ శ్యామలరావును బదిలీ చేసింది. ఆయన స్థానంలో టీటీడీ ఈఓగా అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా నియమించారు. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శిగా అనంత్‌రామ్‌ను బదిలీ చేశారు. రెవెన్యూశాఖ (ఎండోమెంట్) కార్యదర్శిగా ఎం.హరిజవహర్‌లాల్‌ను నియమించారు. ఆ స్థానంలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వాడ్రేవు వినయ్ చంద్‌ను రిలీవ్ చేసింది. అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండేను నియమించింది. మైనార్టీ, సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్‌ను బదిలీ చేసింది. ఫ్యాక్టరీస్, బాయిలర్స్ అండ్ ఇన్సురెన్స్, మెడికల్ సర్వీసెస్ కార్యదర్శిగా ఎం.వి.శేషగిరి బాబు బదిలీ చేసింది. ఆయనకు లేబర్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఏమ్. టీ. కృష్ణబాబును.. రోడ్లు, భవనాలు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. అలాగే పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆరోగ్య శాఖ కార్యదర్శిగా సౌరవ్ గౌర్‌ను బదిలీ చేశారు. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేష్ కుమార్ మీనాను నియమించారు. ఆయనకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను బదిలీ చేశారు.

# ఫిరాయింపు ఎంఎల్ఏల కీలక నిర్ణయం..

- సమాధానంకు మరీ కొంత సమయం కావాలి.
- స్పీకర్ కు ఫిరాయింపు ఎమ్మెల్యేల వినతి
- ఇదంతా నాన్చుడు కోసమే కోర్టుకు వెళ్లనున్న టిఆర్ఎస్



**హైదరాబాద్, సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఫిరాయింపు ఎంఎల్ఏల వ్యవహారంలో బిగ్ ట్విస్టు చోటుచేసుకుంది. తొమ్మిదిమంది ఫిరాయింపు ఎంఎల్ఏలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ఆదివారం రాత్రి భేటీ అయిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుండి పదిమంది ఎంఎల్ఏలు కాంగ్రెస్ లోకి ఫిరాయించారు.వీరిలో స్టేషన్ ఘన్ పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి కి జ్వరంగా ఉన్న కారణంగా రేవంత్ భేటీలో పాల్గొనలేదు. వీరందరిపైన అనర్హత కత్తి వేలాడుతున్న నేపద్యంలో ఈ భేటి జరగటం సంచలనంగా మారింది. కేటీఆర్-ఫిరాయింపు ఎంఎల్ఏల మధ్య వ్యవహారం 'టామ్ అండ్ జెర్రీ' టీవీ షోలాగ తయారైంది. ఇంతకీ భేటీలో ఏమి జరిగిందంటే స్పీకర్ నోటీసులకు సమాధానాలు ఇచ్చేందుకు మరింత సమయం కావాలని అడగాలని డిసైడ్ చేసినట్లు సమాచారం. సుప్రింకోర్టు ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫిరాయింపు ఎంఎల్ఏలందరికీ నోటీసులు జారీచేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేపీ వివేకానంద గౌడ్, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు వేర్వేరుగా కేసులు దాఖలుచేశారు. ఈ కేసులను విచారించిన సుప్రింకోర్టు మూడు మాసాల్లో ఫిరాయింపులపై ఎలాంటి యాక్షన్ తీసుకున్నారో తనకు చెప్పాలని స్పీకర్ ను ఆదేశించింది. దాని ఫలితంగానే ఫిరాయింపు ఎంఎల్ఏలకు స్పీకర్ నోటీసులు జారీచేస్తున్నారు. పదిమంది ఎంఎల్ఏల్లో ఎంతమందికి నోటీసులు అందాయన్న విషయంలో క్లారిటిలేదు. గద్వాల ఎంఎల్ఏ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకటరావు, జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్ కుమార్ కు నోటీసులు అందినట్లు వారే స్వయంగా చెప్పారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే తాము బీఆర్ఎస్ లో నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించలేదని ఈ ఎంఎల్ఏలు అంటున్నారు. తాము పార్టీ ఫిరాయించామని జరుగుతున్న ప్రచారం అంతా అబద్ధమని చెబుతున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే తాము రేవంత్ ను కలిసినట్లు చెబుతున్నారు. ఇదేవిషయాన్ని స్పీకర్ కు పంపిన సమాధానంలో బండ్ల స్పష్టంచేశారు.ఇక మిగిలిన ఎంఎల్ఏలు నోటీసులకు ఏమని సమాధానాలు ఇస్తారో చూడాలి. ఈ నేపథ్యంలోనే సమాధానాలు ఇవ్వాల్సిన ఎంఎల్ఏలు మరింత సమయం కావాలని స్పీకర్ ను కోరాలని డిసైడ్ చేశారు. వీరికి అవసరమైన న్యాయసలహాలు ఇచ్చేందుకు అడ్వకేట్ జనరల్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. నోటీసులకు సమాధానాలు ఇవ్వటానికి ఎంత గడువు కోరబోతున్నారన్న విషయాన్ని గోప్యంగా ఉంచారు. వీరి రిక్వెస్టును స్పీకర్ ఆమోదిస్తారా అన్నది తెలీదు. ఎందుకంటే ఇప్పటికే వీరి వ్యవహారంపై నిర్ణయం తీసుకునేందుకు సుప్రింకోర్టు స్పీకర్ కు మూడునెలల గడువు విదించింది. మరో నెలన్నర అయితే గడువు పూర్తవుతుంది. మూడునెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే సుప్రింకోర్టు ఏ విదంగా స్పందిస్తుందన్నది ఆసక్తిగా మారింది. ఈవిషయాలను గ్రహించే సుప్రింకోర్టులో మరోసారి కేసులు వేయాలని కేటీఆర్ నిర్ణయించింది. నోటీసులు, సమాధానాలు, మళ్ళీ నోటీసులు, మళ్ళీ సమాధానాల పేరుతో ఫిరాయింపులు కాలయాపన చేస్తారనే అనుమానం కేటీఆర్ కు వచ్చినట్లుంది. అందుకనే మరోసారి సుప్రింకోర్టులో కేసులు వేయబోతున్నట్లు కేటీఆర్ చెప్పింది. మరి తాజా భేటీలో తీసుకున్న నిర్ణయం పర్యవసానాలు ఎలాగుంటాయో చూడాల్సిందే.

# ఎడిటోరియల్

## రాజకీయాల్లోకి వైఎస్ రాజారెడ్డి ?

ఎవరీ రాజారెడ్డి అని ఆశ్చర్యపోనవసరం లేదు. వైఎస్సార్ కుటుంబంలోనే కొత్త తరం యువకుడు అని గుర్తుకుంచుకుంటే చాలు. నిజానికి రాజారెడ్డి అంటే వైఎస్సార్ తొలి తరం పేరు గుర్తుకు వస్తుంది. వైఎస్సార్ కి ఆయన తండ్రి. అయితే ఆ పేరుతో వైఎస్సార్ కి ఒక మనవడు ఉన్నాడు. వైఎస్ షర్మిల కుమారుడే ఈ రాజారెడ్డి. ఇపుడు నవతరం ప్రతినిధిగా రాజకీయాల్లోకి రాజారెడ్డి అడుగు పెడుతున్నారు అన్న ప్రచారం అయితే చక్కర్లు కొడుతోంది. తన తల్లి ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారానే అరంగేట్రం చేయడానికి రాజారెడ్డి చూస్తున్నారు అని అంటున్నారు. దానికి శుభారంభంగా తల్లి షర్మిలతో కలసి రాజారెడ్డి కర్నూల్ కి వస్తున్నారు అని అంటున్నారు.వైఎస్సార్ ఫ్యామిలీలో తొలి తరంలో రాజారెడ్డి రాజకీయాల వైపు నడిచారు. ఆయన పులివెందుల సర్పంచ్ గా పనిచేశారు. ఆయన సతీమణి వైఎస్సార్ తల్లి కూడా పులివెందుల సర్పంచ్ గా చేశారు. ఇక వైఎస్సార్ ని రాజకీయాల్లో ప్రోత్సహించింది రాజా రెడ్డి అని చెబుతారు. వైఎస్సార్ వారసుడిగా జగన్ 2009లో కడప నుంచి ఎంపీగా పోటీ చేయడంతో ఎంట్రీ ఇచ్చారు. ఇక వైఎస్సార్ తనయ షర్మిల కూడా భారీ పాదయాత్ర నిర్వహిస్తూ వైఎస్సార్ పార్టీ కోసం పనిచేయడం ద్వారా 2013లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తరువాత ఆమె తన అన్న వైఎస్ జగన్ ని తో విభేదించి 2021లో వైఎస్సార్ టీపీని ఏర్పాటు చేశారు. 2023లో దానిని కాంగ్రెస్ లో విలీనం చేసి 2024 జనవరిలో ఏపీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఆమె కుమారుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం అవుతోంది అని అంటున్నారు.రాజారెడ్డి విషయానికి వస్తే అమెరికాలో చదువుకున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో అతనికి వివాహం జరిగింది. తన తల్లితో కలిసి తాత వైఎస్సార్ వర్ధంతికి జయంతికి ఆయన ఇడుపులపాయలో పెద్దాయన సమాధి వద్ద నివాళి అర్పిస్తూ కనిపిస్తారు అంతకు మించి ఆయన రాజకీయంగా ఏమీ సందడి చేసింది లేదు. ఈ క్రమంలో అకస్మాత్తుగా తల్లితో కలసి తొలిసారి రాజకీయ కార్యక్రమానికి రాజా రెడ్డి హాజరు అవుతున్నారు అంటే దాని మీదనే అతి పెద్ద చర్చ సాగుతోంది. రాజకీయాల పట్ల ఆసక్తి ఉంటేనే వారసులు ఎవరైనా ఈ వైపుగా తొంగి చూస్తారు. అలాంటిది షర్మిలతో పాటు వస్తున్నాడు అంటే ఆ యువకుడికి కూడా రాజకీయ అభిలాష ఉందని అంటున్నారు.ఇక కర్నూల్ మార్కెట్ యార్డు వద్ద ఉల్లి రైతులను పరామర్శించేందుకు పీసీసీ చీఫ్ హోదాలో షర్మిల వస్తున్నారు. ఆమెతో పాటుగా హైదరాబాద్ లోని తన ఇంటి నుంచి రాజారెడ్డి బయలుదేరారు. ఇక్కడ విశేషం ఏమిటి అంటే తన అమ్మమ్మ విజయమ్మ దీవెనలు ఆయన తీసుకోవడం. బయటకు వచ్చి మరీ విజయమ్మ మనవడిని ఆశీర్వదించారు అంటే ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు అని అంటున్నారు. వైఎస్సార్ సతీమణిగా ఆమె దీవెనలతో యువనేతగా ఎదిగేందుకు రాజారెడ్డి రంగంలోకి దిగబోతున్నారు అని అంటున్నారు.

## అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వచేసినా చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి )రైతులకు అత్యంత పారదర్శకంగా, జవాబు దారీ తనంతో సేవలందించాలని, అధికార యంత్రాంగానికి సహాయ సహకారాలు అందిస్తూ అన్నదాతలకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. ఎరువుల డీలర్లకు సూచించారు.సోమవారం కలెక్టరేట్లో ఎరువుల డీలర్లతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు ఎరువుల విక్రయాలు జరగాలని.. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువుల దుకాణాలకు వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని.. నీడ సౌకర్యంతో పాటు తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. అవసరానికి మించి యూరియాను వినియోగించకుండా అన్నదాతలకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా ప్రయోజనాల గురించి కూడా అవగాహన కల్పించి, వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. వివిధ రకాల పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తోందని.. ఎరువుల విషయంలో డీలర్లు సహకరించి రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. ఎరువులకు సంబంధించి అమ్మకాలు, నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎరువుల పంపిణీ వ్యవస్థను కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని.. ఈ కేంద్రానికి రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, మార్క్ఫెడ్ డీఎం నాగమల్లిక, వివిధ కంపెనీల డీలర్లు పాల్గొన్నారు.

## అద్భుతం "అంజూరపు చెట్టు"



ఔషద గుణం కల్గియున్నది
అంజూరపు పండ్లు తింటే
ఆరోగ్యమే ఆరోగ్యము
ఆరగించాలోయ్!అనుదినము
సత్ఫాలితాలు అద్భుతము
తలపించు మేడిపండు రూపము
ఉపయోగపడే ఈ వృక్షము
మంచిది చెట్టు ఏదైనా
సంరక్షించు ఇకనైనా
చెట్లను చేయకు నాశనము
భవిత యగును అంధకారము
చేతనైతే పెంచాలోయ్!
నరుకువేయుట మానాలోయ్!
పంచును స్వచ్ఛమైన వాయువు
పెంచును మానవుని ఆయువు
అది అంజూరపు చెట్టైనా
మరి ఏజాతి తరువైనా

అరుదైన అందమైన చెట్టు
అపురూపం అంజూరపు చెట్టు
దాని ఫలాలు అతిమధురము
అందిస్తుంది ఆరోగ్యము
తరువు చూడ మిగుల చిన్నది
వృక్షాల్లోనూ బహు మిన్నది
అమూల్యము అంజూరపు చెట్టు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

# అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- కూటమి ప్రభుత్వం మేలుకొని ఎరువుల సరఫరా సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలి
- బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి
- ఉచిత పంట బీమాను పునరుద్ధరించాలి
- వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలి

**- కామరాజ్ హరీష్**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో యూరియా కోసం,ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్రపోతోందిని.ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఓలకు వినతిపత్రాలిచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్సార్సీపీ ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నందిగామ ఆర్డిఓ కార్యాలయం వద్ద అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లాలో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులను ఏకం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో యూరియా కోసం,ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.యూరియా బస్తాల కోసం రోజుల తరబడి,గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారన్నారు.పగలనక,రాత్రనక క్యూల్లో నిలబడలేక యూరియా కోసం అగచాట్లు పడుతున్నారన్నారు.రాష్ట్రంలో యూరియా కొరత వేధిస్తుంటే మరోవైపు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయన్నారు.పంటలకు సమయానికి ఎరువులు అందకపోవడం వల్ల దిగుబడులు తీవ్రంగా తగ్గే పరిస్థితి నెలకొందన్నారు.ప్రైవేటుకు ఇచ్చిన ఎరువులను బ్లాక్ చేసి బస్తా రూ.270 ఉంటే,దాన్ని రూ.450-600కు అమ్ముతున్న పరిస్థితులు ఉన్నాయి.అంటే ఒక్కో బస్తామీద రూ.200 నుంచి రూ.400 వరకూ అధికంగా రైతులకు భారం అవుతోందన్నారు.అయినా కూడా కొందామని సిద్ధపడితే చాలా చోట్ల యూరియా కావాలంటే గుళికలు లేదా పురుగు మందులు కూడా కొనాలని రైతులకు ఇష్టం లేకున్నా బలవంతంగా అంటగడుతున్నారన్నారు.జగనన్న ప్రభుత్వం హయాంలో ఉన్న ఆర్బీకే వ్యవస్థ ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు,విత్తనాలు, పురుగుమందులు సకాలంలో అందేవన్నారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం వల్ల అన్నదాతలకు అసౌకర్యం కలుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం ఇప్పటికైన మేలుకొని ఎరువుల సరఫరా సరిపడా ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.రైతులందరికీ సమృద్ధిగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలన్నారు.ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.ఉచిత పంట బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలన్నారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు.

# ఈ నెల 9 న (నేడు) జరిగే అన్నదాత పోరుని జయప్రదం చెయ్యండి

## భవానిపురం వైసీపీ క్లస్టర్ అధ్యక్షులు కేసరి కృష్ణా రెడ్డి పిలుపు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాస రావు సారథ్యంలోలిఈ నెల 9 వ తేదీ మంగళవారము ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగే అన్నదాత పోరు'ను విజయ వంతం చేయండనిభవానిపురం క్లస్టర్ అధ్యక్షులు కేసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసరి కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి , ఎండి ఇర్ఫాన్ , బాపతి కోటి రెడ్డి ,ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీ బత్తిన మల్లికార్జున్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా నందిగామ ఆర్డీవో కార్యాలయంలో ఈ నెల 9 వ తేదీ మంగళవారము వినతి పత్రాలు అందజేత జరుగుతుందనిరాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని ఎండగడతామని వెల్లడించారు.వైసీపీ ప్రభుత్వంలో యూరియా, విత్తనాలను ఆర్బికే, సొసైటీల ద్వారా అందించామని, రైతులు క్యూలైన్ లో నిలబడి సొమ్మసిల్లి పడిపోయే పరిస్థితులను కూటమి ప్రభుత్వం తెచ్చిందని దుయ్యబట్టారు.రైతులు క్యూలైన్లో నిల్చుంటే తప్పేంటంటూ అన్నదాతను అవమానించేలా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారని ఆయన వ్యాఖ్యలను ఖండించారు.270కు విక్రయించాల్సిన యూరియా బస్తాను 300 ఒక పైగా అమ్ముతూ రైతు ధనాన్ని బ్లాక్ మార్కెట్లో 250, నుండీ 300 కోట్లు లూటీ చేశారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.కూటమి ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైంది..వరదలతో పంట నష్టపోతే ఆదుకునే పరిస్థితి లేదు. వ్యవసాయం అంటేనే చంద్రబాబుకు ఇష్టముండదని మొదట్నుంచి వ్యవసాయం దండగని ధోరణిలోనే ఉండేవారని వారంతా ముక్తకంఠంతో ధ్వజమెత్తారు.కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తున్నారు.బాధ్యతల నుండి తప్పుకుని కార్పొరేట్ సంస్థలను ప్రవేశపెట్టే కార్యక్రమం చేస్తున్నారు.17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వ చట్టాల్లోనే ఉంచాలని వైఎస్ఆర్సిపి డిమాండ్ చేస్తుందన్నారు.అనంతరం పార్టీ రైతు విభాగం నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 41వ డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్ , 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటి రెడ్డి , 45 వ డివిజన్ అధ్యక్షులు సరగడ శంకర్ రెడ్డి , స్టేట్ ఐ టి వింగ్ జాయింట్ సెక్రెటరీ దొడ్డ రాజశేఖర్ రెడ్డి ,ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం జనరల్ సెక్రెటరీ బత్తిన మల్లికార్జున్ రెడ్డి , జిల్లా రైతు విభాగం సెక్రటరీ మూలే కొండారెడ్డి , జిల్లా రైతు విభాగం ఎగ్జిక్యూట్ నెంబర్ కాపులపల్లి చిన్నారెడ్డి , జిల్లా రైతు విభాగం ఎగ్జిక్యూట్ నెంబర్ తాడి అంజిరెడ్డి , జిల్లా సాంస్కృతిక జనరల్ సెక్రెటరీ వెన్న వెంకట సుబ్బారెడ్డి , వివిధ హోదాల్లో ఉన్న పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాన్య భక్తుల సంతృప్తే ధ్యేయంగా సౌకర్యాల ఏర్పాటు.

## దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్.





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విశ్వావసు నామ సంవత్సర దసరా ఉత్సవ ఏర్పాట్లు మరియు ఇంద్రకీలాద్రి క్షేత్ర అభివృద్ధి పనులు సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ క్షేత్రస్థాయిలో పర్యటన జరిపి, సమీక్ష నిర్వహించారు.దేవస్థానం కనకదుర్గా నగర్ ప్రారంభం నుండి కాలినడకన కమిషనర్ పర్యటన ప్రారంభమై ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్, కొత్తగా నిర్మించిన బి. టి రోడ్,నిర్మాణం లో ఉన్న ప్రసాదంపోటు, అన్నదానం భవనాలు తదితర పనులను దేవదాయ శాఖ చీఫ్ ఇంజినీర్, దేవస్థానం ఈవో, ఇంజినీరింగ్ అధికారులతో కలిపి పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ మీడియాతో మాట్లాడుతూ......శ్రీ కనకదుర్గమ్మ వారి దసరా ఉత్సవాలు దేశ వ్యాప్తంగా ప్రాముఖ్యమైనవని, ఈ సెప్టెంబర్ 22 నుండి ప్రారంభమయ్యే ఉత్సవాలకు దేశవ్యాప్తంగా 10 లక్షలకు పైగా భక్తులు విచ్చేస్తారని అంచనా కాగా, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లు పై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, దేవస్థానం ఈవోలు సమీక్ష జరుపు తున్నారని, దేవదాయశాఖ నుండి అన్ని కోణాల్లో పర్యవేక్షణ చేస్తున్నామని కమిషనర్ అన్నారు.రాబోయే 10 రోజులు చాలా కీలకంగా భావించి, దసరా ఏర్పాట్లు వేగవంతం చేసేందుకు దేవదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ తో కలిసి పరిశీలన చేస్తున్నట్లు,సామాన్య భక్తుల సంతృప్తే ధ్యేయంగా సౌకర్యాల ఏర్పాటు చేస్తున్నామని, సాంకేతికత వినియోగించి భక్తులకు మరిన్ని సేవలు అందించే సంకల్పంతో ఉన్నామని రామచంద్ర మోహన్ వివరించారు..ఉత్సవ ఏర్పాట్లు ఈ నెల 15 కి కచ్చితంగా పూర్తి అయ్యేలా చూస్తున్నామని, అదనపు పనులు ఏమైనా మిగిలినా, ఫినిషింగ్ వర్క్స్ ఉన్నా అధికార యంత్రాంగం సూచనలతో ముందుకు సాగుతామని కమిషనర్ పేర్కొన్నారు .నూతన ప్రసాదాల పోటు లో ప్రధానంగా అమ్మవారి ప్రసాదముల తయారీ జరుగుతుందని, అదే విధంగా నూతన అన్నదాన భవనంలో రెండు అంతస్తుల్లో బఫే విధానం లో భక్తులకు భోజన ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రామచంద్ర మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో, ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో దేవదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ శేఖర్,దేవస్థానం ఈవో వి. కె శీనా నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కెవి ఎస్ ఆర్ కోటేశ్వరరావు, బి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఇతివృత్తాలే కథలకు ప్రేరణ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 8:(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో మన చుట్టుపక్కల జరిగే సంఘటనలు, ఇతివృత్తాలే కథా రచనకు అవసరమైన ప్రేరణ అందిస్తాయని కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు కథా రచన పోటీల బహుమతి ప్రదానోత్సవం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ కథలను సమాజ ప్రతిబింబాలుగా వర్ణించారు. చెప్పదలచుకున్న విషయాన్ని సూటిగా, నేర్పుగా చెప్పటం కథకు ఆదరణ తీసుకువస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్ మాట్లాడుతూ ప్రముఖ కథా రచనలను విద్యార్థులు అధ్యయనం చెయ్యాలని, వివిధ రచనా రీతులను విమర్శనా పూర్వకంగా పరిశీలించాలని సూచించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జి.నాగరాజు మాట్లాడుతూ మొత్తం 52 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. కె.దివ్య (బి.ఎస్సీ సెకండ్ ఇయర్), ఎం. ఝాన్సీలక్ష్మి (ఎస్ ఆర్ ఎస్ వి బీఈడీ కాలేజీ), ఎం. లక్ష్మీ ప్రసన్న (బి.ఎస్సీ థర్డ్ ఇయర్) వరుసగా ప్రథమ, ద్వితీయ, బహుమతులు గెలుచుకున్నారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ వి.పవన్ కుమార్ రెడ్డి, ప్రఖ్య నాగరేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ క్లబ్ వారోత్సవాలు

**జర్నలిస్టులకు,పేపర్ బాయ్,సంఘ సేవకులకు ఘన సత్కారాలు**

**వాసవి క్లబ్ గోమతి భవానిపురం సేవలు అమోఘం**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి):** వాసవి క్లబ్( గోమతిభవానిపురం) వారు వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 1 నుంచి 7 వరకుఅనేక అమోఘమైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విభిన్న రంగాల్లోని ప్రముఖులను ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివారంఅంతర్జాతీయ పత్రికా విలేఖరుల దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖదినపత్రిక పాత్రికేయులు సీనియర్ జర్నలిస్టు,వార్తా ప్రభ దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ యేమినేని వెంకట రమణ, ఆంధ్ర పత్రిక విలేఖరి అడ్డూరి రమేష్ లను సన్మానించారు.సమాజానికి విలేకరులు చేస్తున్న సేవలు కొనియాడారు. అలాగే కోడి కూతకంటే ముందే మేల్కొని ప్రపంచదేశాల సమాచారం, స్వదేశీ సమాచారం, రాష్ట్ర,జిల్లా, నగరాల సమాచారం పొందుపరిచిన వార్తా దినపత్రికను నిత్యం ప్రతి పాఠకులకులకి సూర్యుని కంటే ముందుగా గుమ్మాలు ముంగిట దినపత్రిక నుంచే పేపర్ బోయ్ ను, అదే విధంగా గురువులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈవారోత్సవాల్లో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలో పలు దేవాలయాలకుదేవతామూర్తులకు కావలసిన ఆభరణాలను సమర్పించారు. అదేవిధంగాపేద వైశ్యులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోచీఫ్ గెస్టు తల్లం రామకృష్ణ,ప్రెసిడెంట్ రంగాఅనంతలక్ష్మీ,ట్రెజరర్ మద్దిసాయి కృష్ణకుమారి,క్లబ్ ఛార్టర్డ్ ప్రెసిడెంట్ పచ్చిపులుసు లక్ష్మీశుభ,రంగాశ్రీనివాసరావు, నూనె మోహిని కుమారి తదితరులు పాల్గొన్నారు. కాగా విలేకరులతో పాటుగా పేపర్ బాయ్ కష్టాలు గుర్తించి ఇలా సన్మానించడం పట్ల సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ ఈ కార్యక్రమం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడలో 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు-2025'

***నవంబర్ 22 , 23 రెండు రోజుల పాటు సాహిత్య సాంస్కృతిక వేడుకలు***

***లోగో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ***



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ సౌజన్యంతో మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో సాంస్కృతిక రాజధాని విజయవాడలో 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు-2025' పేరుతో రెండు రోజుల పాటు సాహిత్య సాంస్కృతిక వేడుకలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల లోగోను సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అయన కార్యాలయంలో ఆవిష్కరించారు. కవులు, రచయితలు, కార్టూనిస్టుల ఆత్మీయ సమ్మేళనంగా రూపొందుతున్న ఈ ఉత్సవాలలో సాహిత్యం, భాష, సమకాలీన సమస్యలు వంటి వివిధ అంశాలపై సదస్సులు జరుగుతాయి. కవి సమ్మేళనం, పుస్తకావిష్కణలు, సత్కారాలు వుంటాయి. ఈ సందర్భంగా సమకాలీన సమస్యలపై కథ, కవితల పోటీ, పర్యావరణం, సోషల్ మీడియా, ధూమపానం, డ్రగ్స్ వంటి అంశాలపై కార్టూన్లపోటీలు వుంటాయి. పోటీలో గెలుపొందిన రచయితలకు, కవులకు, కార్టూనిస్టులకు నగదు బహుమతులు వుంటాయి. పోటీకి వచ్చిన రచనలు, కార్టూన్లతో ఒక ప్రత్యేక సంచిక కూడా వెలువడుతుంది. కవి సమ్మేళనంలో పాల్గొనేవారు 30 లైన్లకు మించని కవితలుగానీ లేదా గేయం, పద్యం, గజల్ చదవొచ్చు. నాలుగు నిమిషాలకు మించని సందేశాత్మకమైన ఏకపాత్రలు, స్కిట్స్ కూడా చేయవచ్చు. ఇవి మహిళల్ని కించపరిచేవిగా వుండకూడదు. పాల్గొనాలన్న ఆసక్తి వున్న వారు తమ రచనల్ని, ఏకపాత్రల్ని, స్కిట్స్ ను ముందుగా %ఝశ్రీశ్రీవేవవస్త్రు.ంంంఏస్త్రఝఅశ్రీ.ఞశీవ% ఈమెయిలు కు పంపాలి. ఆమోదం పొందిన రచనల్ని, స్కిట్స్ ను మాత్రమే ప్రదర్శనకు అంగీకరిస్తారు. మీ రచనలు, స్కిట్స్, ఏకపాత్రల్ని పంపాల్సిన చివరి తేదీ అక్టోబరు 25. పూర్తి వివరాలకు 92464 15150, 83329 03156 నెంబర్లలో సంప్రదించవచ్చు.

# కే బి ఎన్ కళాశాల్లో నేడు విశ్వనాథ జయంత్యుత్సవాలు

**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 8:(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగులో మొదటి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థానకవి 'కవి సమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ 130వ జయంతి ఉత్సవాన్ని తమ కళాశాల తెలుగు విభాగం, సంస్కార భారతి సంయుక్త నిర్వహణలో బుధవారం నిర్వహించనున్నట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల, పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త, కాశీకవి డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ కు విశ్వనాథ సాహితీ పురస్కారం అందించి సత్కరిస్తామన్నారు. ఉదయం గం.8లకు లెనిన్ సెంటర్లోని విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి నివాళి అర్పిస్తామని పేర్కొన్నారు.

# అభివృద్ధికి.. అమ్మకానికి తేడా తెలియని వైసీపీ నాయకులు

**వైసీపీ నేతలు తప్పుడు ఆరోపణలనే నమ్ముకున్నారు**
**మెడికల్ కాలేజీలపై వైసీపీ ఆరోపణలు అర్ధరహితమన్న మంత్రి కొల్లు రవీంద్ర.**

**మచిలీపట్నం సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)**పిపిపి పద్దతిలో అభివృద్ధి చేయడానికి, ప్రైవేటు పరం చేయడానికి మధ్య తేడా తెలియని అజ్ఞానులు వైసీపీ నేతలు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్దతిలో తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తుంటే.. చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మచిలీపట్నంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు..రాష్ట్రంలో అధ్వాన్నంగా తయారైన వ్యవస్థల్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా క్రమబద్ధీకరిస్తున్నాం. ప్రజలకు మెరుగైన ప్రయోజనాలు అందించేందుకు చిత్తశుద్ధితో శ్రమిస్తున్నాం. కూటమి హయాంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అండ్ బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కాలేజీలను ఎక్కడా ప్రైవేటీకరణ చేయడం లేదని, పిపిపి పద్దతిలో తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నాం. దాతల సహకారంతో మెడికల్ కాలేజీల నిర్మాణం గురించి మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లలో ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీని వైసీపీ హయాంలో కేవలం 30% పనులు చేస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక



55% పనులు పూర్తి చేశాం. జగన్ రెడ్డి నామమాత్రంగా క్లాసులు ప్రారంభించగా, మేము పూర్తిస్థాయిలో తరగతులు ప్రారంభించాం. వైసీపీ పాలనలో పీజీ కోర్సులకు నిధులు కూడా దారి మళ్లించారు. మచిలీపట్నం ప్రజలకు ఉన్నత వైద్య విద్య అందించడం మాకే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించాం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే.. జగన్ రెడ్డి ఎన్ని ఏర్పాటు చేశారో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. 17 కాలేజీలు అంటూ హడావుడి చేస్తున్న వైసీపీ నేతలు వాటిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సామాజిక సంక్షేమం గురించి వైసీపీ నేతలకు జగన్ రెడ్డికి మాట్లాడే కనీస అర్హత కూడా లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 64 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నుండే పెంచిన పెన్షన్లను అమలు చేస్తూ.. జులైలో ఒక్కొక్కరికి రూ.7000 అందించాం. దివ్యాంగులకు రూ.6000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు చొప్పున అందించాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 48 లక్షల మందికి, తల్లికి వందనం పథకాన్ని 67 లక్షల మందికి అందించాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను పక్కాగా అమలు చేశాం. జగన్ రెడ్డి విమర్శలు చేస్తున్నాడు. అసలు సంక్షేమం గురించి మాట్లాడే అర్హతే జగన్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రజలకు ఎలా మేలు చేయాలా అని కూటమి ఆలోచిస్తుంటే.. ప్రజల్ని తప్పుదోవ పట్టించడం, దుష్ప్రచారం చేయడంపై వైసీపీ నేతలు దృష్టి సారించినట్లున్నారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం మొత్తం బయటకు వస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వంపై నిందలేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ లోగిశెట్టి స్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కార్పొరేటర్లు అన్నం ఆనంద్, దేవరపల్లి అనిత, మరకాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగరాము, దింతకుర్తి సుధాకర్,మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె నాని, జనసేన నాయకుడు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం.


**గోడ పత్రికల ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.**



**మచిలీపట్నం సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)** 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా కలెక్టర్ , వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం నందు73,237 మంది నిరక్షరాస్యులను లక్ష్యముగా చేసుకొని అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించామని అన్నారు. గత సంవత్సరం ఉల్లాస్ కార్యక్రమంలో పాల్గొని బాగా పనిచేసినటువంటి 14 మంది వాల్ ఇంటర్ టీచర్లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ విద్యాసంస్థల్లో 100% అక్షరాస్యత సాధించాలని కోరారు. ఉల్లాస్ కార్యక్రమం అవగాహనపై వయోజన విద్యా కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోడ పత్రికలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా ఉపసంచాలకులు హాజీబెగ్, వయోజన విద్య సిబ్బంది, ఉల్లాస్ వాలంటీర్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలు రాజకీయంగా ఎదగాలి

**కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):** వడ్డెరలు విద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదగాలని వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు కోరారు. పట్టణంలోని పుట్లమ్మ గట్టు సామాజిక భవనంలో కొండపల్లి మున్సిపాలిటీ వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాజకీయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో గెలుపోటములను నిర్దేశించే స్థాయిలో మున్సిపాలిటీలో 12 వేల మంది, నియోజకవర్గంలో 27 వేల మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకుని మన హక్కుల కోసం పోరాడాలన్నారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగం, హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు వడ్డెర్లకు పార్టీ పదవులు, రాజ్యాంగబద్ధమైన పదవులు, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని కోరారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లు పోటీ చేసే అవకాశం కల్పించాలని, అందుకు ప్రతిఒక్కరూ చైతన్యం కలిగి ఉండాలన్నారు. సమావేశం ఏర్పాటు చేసిన కొండపల్లి మున్సిపాలిటీ వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులను అభినందించారు. వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసును సంఘ సభ్యులు, పెద్దలు దుశ్శాలువాతో సత్కరించారు.

## డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం మల్లెల పద్మనాభరావు కాలనీలో డ్రైనేజీ సమస్యతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం నాడు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మౌస్మి తో కలిసి పరిశీలించారు. తక్షణమే డ్రైనేజీ కూడికను తీయాలని, కచ్చా డ్రైన్ ద్వారా నీటిని మళ్లించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉన్నందున డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. తాత్కాలిక చర్యల ద్వారా అయినా సరే డ్రైనేజీ నీరు నిల్వ ఉండకుండా మళ్ళిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, రావి ఫణి,జల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం శిక్షణ తరగతులు ప్రారంభించిన నెట్టెం రఘురాం

**మచిలీపట్నం సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం కేడీసీసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) పెడన అవనిగడ్డ మచిలీపట్నం అధ్యక్షులతో శిక్షణ తరగతులను ప్రారంభించిన మాజీ మంత్రి ,కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు, రైతులు, గ్రామస్థులు నమ్మకంతో పిఎసిఎస్ అధ్యక్షులు వ్యవహరించాలని మన మీద నమ్మకంతో రైతులు పెట్టుబడులు పెడుతున్నారు. ప్రతి రూపాయి డిపాజిట్‌కి పిఎసిఎస్ సంపూర్ణ భద్రత కల్పిస్తుందని స్పష్టంగా తెలియజేశారు. డిపాజిటర్ల ఆస్తి పట్ల ఎటువంటి సందేహం అవసరం లేదని హామీ ఇచ్చారు.పిఎసిఎస్ అందిస్తున్న వడ్డీ రేట్లు రైతులకు, డిపాజిటర్లకు లాభదాయకంగా ఉండేలా నిర్ణయించబడ్డాయి అనిభవిష్యత్తులో కూడా వడ్డీ చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకుంటామని సమావేశంలో స్పష్టం చేశారు. ప్రజల కష్టార్జిత డబ్బును గౌరవంగా కాపాడుతామని తెలిపారు. పిఎసిఎస్ అధ్యక్షులు అడిగిన ప్రతి ప్రశ్నకు చైర్మన్ నెట్టెం రఘురాం ప్రత్యక్షంగా సమాధానం ఇచ్చి , భవిష్యత్తులో మరింత సమగ్ర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల కష్టార్జిత డబ్బును పిఎసిఎస్ ఎల్లప్పుడూ గౌరవంగా కాపాడుతుంది అని ఈ సందర్భంగా చైర్మన్ తెలియజేశారు భవిష్యత్తులో పిఎసిఎస్ అధ్యక్షులు గ్రామస్థులలో



మరింత అవగాహన కల్పించి డిపాజిట్లు పెంపొందించడం కొత్త డిపాజిట్ స్కీములు ప్రవేశపెట్టి రైతులకు, మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక ప్రయోజనాలు అందించడం పిఎసిఎస్ ఆర్థిక స్థాయిని మరింత బలోపేతం చేసి ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించి ఇతర వ్యాపార మార్గాల వైపు దృష్టి పెట్టాలని తద్వారా రైతులకు మరింత విస్తృత సేవలు చేయాలని ఈ సందర్భంగా చైర్మన్, పిఎసిఎస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు

## దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి-నాగ జగన్ బాబురావు.



**కైకలూరు సెప్టెంబర్ 8 (వార్తా ప్రభ)** కైకలూరు మండలం,దానగూడెం దళిత వాడలో జరిగినటువంటి దారుణమైనటు వంటి సంఘటన విషయమై మాల మహానాడు అధ్యక్షుడు డాక్టర్ సేవా నాగా జగన్ బాబురావు ఆధ్వర్యంలో మాల కమిటీ సభ్యులు అందరూ కూడా కలిసి వెళ్లి ఆ గ్రామంలోని మాలలకు జరిగిన సంఘటనపై వారి తల్లిదండ్రులను పరామర్శించి మరియు బంధువులను కూడా పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పి మీకు మాల మహానాడు అండగా ఉంటుంది.అని చెప్పి ధైర్యాన్ని ఇచ్చి రావటం జరిగింది. ఈ విషయ మై బాబురావు మాట్లాడుతూ వినాయకుని ఊరేగింపు సందర్భంగా ఏర్పడినటువంటి గొడవలో ఓసి కులానికి చెందినటువంటి కొంతమంది వ్యక్తులు ఎస్సి మాల కులానికి చెందినటువంటి వారిని దారుణంగా కొట్టి తలకాయలు పగలగొట్టి పొట్టలో పేగులు బయటికి వచ్చేలాగా బ్లేడ్లతో కోయటం మేము తీవ్రంగా ఖండిస్తున్నామని,ఆ విషయమై పోలీసు వారు ఇకముందు ఎప్పుడూ కూడా ఏ గొడవలు జరగకుండా గట్టిగా బందోబస్తు పెట్టి దోషులను కఠినంగా శిక్షించాలని బాబురావు కోరారు. గొడవ సందర్భంగా,మొన్న జరిగినటువంటి ధర్నాలో ఎస్సీలను లాఠీ చార్జ్ చేయటాన్ని మేము కఠినంగా ఖండిస్తున్నాం కానీ అలాంటి సందర్భంలో దూలం నాగేశ్వరరావు పెంపుడు కొడుకైనటువంటి మణికుమార్ ఎస్ఐ ఆడ,మగ తేడ లేకుండా లాటి ఛార్జ్ చేయటానికి మేము కఠినంగా ఖండిస్తున్నాం. కేసులు పెట్టి దోషులను అరెస్ట్ చేసే పనిలో ఉన్నారు.కానీ దూలం నాగేశ్వరరావు తన కొడుకు ఈ గొడవను ఆసరాగా తీసుకొని దళితుల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించడం జరిగిందని దోషులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని. ఒకవేళ కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు,దళితులకు అండగా ఉండని పక్షంలో ఆయన్ని కూడా వ్యతిరేకించటం లో వెనకాడే ప్రసక్తే ఉండదని బాబురావు అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు గరికి ముక్కు రాజేష్,పళ్లెం ఏసుపదం, కలిదిండి మండలం అధ్యక్షురాలు భూపతి సునీత,ముదినేపల్లి మండలం మాల మహానాడు యూత్ అధ్యక్షుడు మట్ట మోహన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజం.. ఉపాధ్యాయులతోనే సాధ్యం



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 8(వార్తాప్రభ)** భావి భారత పౌరులను తీర్చిదిద్ది ఉత్తమ సమాజాన్ని నిర్మించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం, రంగన్నగూడెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన సెకండరీగ్రేడ్ టీచర్ బండపల్లి నాగరాజు ఇటీవల జరిగిన గురుపూజోత్సవంలో కృష్ణాజిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డు తీసుకోవటం జరిగింది. ఈరోజు ఉదయం రంగన్నగూడెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన బండపల్లి నాగరాజుకు అభినందన సభ ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ బండపల్లి నాగరాజు నిత్యకృషీవలుడు అని రంగన్నగూడెం పాఠశాలలో డిజిటల్ బోధన ఇంకా పూర్తిస్థాయిలో కార్యరూపంలోకి రాకముందే దాతల సహాయంతో విద్యార్థులకు డిజిటల్ పాఠాలు చెప్పటం స్వయంగా బోధన సామాగ్రి అందించటం తరచు విద్యార్థులను యాత్రలకు తీసుకువెళ్ళి అవగాహన కల్పించటం ద్వారా ప్రత్యేకంగా నిలిచారని, దాతలను చైతన్యపరచి మౌలిక నదుపాయాలు పెంపొందించటానికి విశేషంగా కృషి చేశారని, భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ఆయన ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికై అవార్డు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బాపులపాడు మండల విద్యాశాఖ అధికారి రాంబాలసింగ్ మాట్లాడుతూ బండపల్లి నాగరాజు బోధనలో మార్గదర్శకత్వం వహిస్తూ పిల్లల మనసుల్లో మంచి స్థానం సంపాదించారని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషిచేయటం జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష ఎన్.ఎం.ఎస్.ఎస్.లో రంగన్నగూడెంకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికవ్వటం, నవోదయ పాఠశాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందే శిక్షణ ఇవ్వటం ద్వారా బండపల్లి నాగరాజు మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. సన్మాన గ్రహీత బండపల్లి నాగరాజు మాట్లాడుతూ సింగన్న గూడెం లోని సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని, కృష్ణాజిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికవటంలో నాతోపాటు సహోపాధ్యాయులు, పాఠశాల దాతలు, విద్యార్థినీ విద్యార్థుల కృషి కూడా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. జాస్మిన్, సహ ఉపాధ్యాయులు పి.ధనలక్ష్మి, జి.శివనాగరాజు, వి.విజయ తదితరులు ప్రసంగించి బండపల్లి నాగరాజుకు అభినందనలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు బండపల్లి నాగరాజుకు మెమెంటో అందజేశారు.



## శరన్నవరాత్రులకు సిద్ధమవుతున్న పిల్లి వారి వీధి

**విస్సన్నపేట సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో పిల్లి వారి వీధి నందు శరన్నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా ముగ్గురమ్మల మూలపుటమ్మ కడు పెద్దమ్మ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు నభూతో నభవిష్యతి అన్న చందంగా సర్వాంగ సుందరంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు. 36 సంవత్సరాలుగా దేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని భక్తిశ్రద్ధలతో వందలాదిమంది అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన వారి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం దుర్గాదేవి అమ్మవారని వారు తెలిపారు.

## మైలవరం నియోజకవర్గంలో పారదర్శక యూరియా పంపిణీ.



**రెడ్డిగూడెం సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని PACS ల ద్వారా రైతులకు యూరియా సకాలంలో, సమానంగా, పారదర్శకంగా పంపిణీ అవుతోంది.శ్రీరాంపురం PACS లో చైర్మన్ నాదెళ్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ జరిగింది.. జరిగిన ఈకార్యక్రమాన్ని పరిశీలించిన రెడ్డిగూడెం మండల టీడీపీ నాయకులు రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "రైతుల అవసరాల పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండే నాయకుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆయన దూరదృష్టితో యూరియా పంపిణీ సజావుగా జరుగుతోంది" అన్నారు.రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ "మాకు కావలసిన యూరియా సమయానికి అందింది. ఇలాంటి వ్యవస్థ ఎల్లప్పుడూ కొనసాగాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు నాగేశ్వరరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, దేవిడ్, శ్రీనివాసరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలి



**చేజర్ల సెప్టెంబరు 08 (వార్తాప్రభ)** చేజర్ల గ్రామంలో అధిక యూరియా వాడకం వలన కలుగు పరిణామాలపై అవగాహన సదస్సు.ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారి బి.జోష్ణ మాట్లాడుతు అధికంగా యూరియా వినియోగం వలన నేలలో ఆమ్లతత్వం పెరిగి పోషకాలు అందుబాటులో లేకుండా ఉంటాయి.నీటి మరియు నేల కాలుష్యం అధికమవుతుంది. పైరు ఎపుగా పెరిగి చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని తద్వారా పురుగుమందులు తెగులు మందులు అధికంగా వాడవలసి వస్తుందని తెలియజేశారు. సేంద్రియ ఎరువుల వాడి యూరియా వినియోగం తగ్గించాలని సూచించడం జరిగింది.సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం చేసినట్లయితే నేల గుల్ల భారీ పోషకాలు అందుబాటులో ఉంటాయని అదేవిధంగా పిఎండిఎస్ కిట్టు వినియోగిస్తే 365 రోజులు నేల ను పచ్చగా ఉంచుటకు వీలుగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత జెడ్బిఎన్ఎఫ్ సుబ్బయ్య విఎఎలు చెంచయ్య మేఘన మరియు పొదుపు సంఘ మహిళా మరియు రైతులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ ఏడిఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన కనిగిరి ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి దంపతులు



**కనిగిరి సెప్టెంబర్ 8 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు సతీమణి మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి రమాదేవి సోమవారం ఒంగోలులోని ఏడిఎం క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి చిరు కానుకను బహుకరించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు అందించాలని, అభివృద్ధిలో భాగంగా నిధులు మంజూరు చేయించి సహకరించాలని కోరారు. అదేవిధంగా ఈనెల 12వ తేదీ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో జరిగే ప్రమాణ స్వీకరణ మహోత్సవమునకు రావాలని ఆహ్వానించారు.

## దోష నివారణకు చంద్ర బింబాల వితరణ.

**మచిలీపట్నం సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రగ్రహణ దోష నివారణకు సర్ప ప్రతిమ, చంద్ర బింబల ప్రతిమలు వితరణ ఇచ్చిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ దంపతులు. నిన్న ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా కానూరు పంచాయతీలోని శివాలయం వద్ద చంద్రగ్రహణం దోష నివారణ కార్యక్రమాలను కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగ్రహణం దోషలన్ని తొలగిపోవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దానాలు అభిషేకాలు పూజా కార్యక్రమాలు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)కొత్తగూడెం,,సెప్టెంబర్ 8: తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19, 20, 21, వ తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో - 2025 పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత ఈ రంగంలో మంచి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఐ టూల్స్ వలన ఫోటో గ్రఫీ రంగంలో కూడా మార్పులు వచ్చాయని దీనికి అనుగుణంగా ఫోటో గ్రాఫర్ లు మెలుకువలు నేర్చుకోవాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నుంచి డ్రోన్ టెక్నలిజీ పై నేర్చుకోవాలని ఎవరికైనా ఉత్సాహం ఉంటే ప్రభుత్వం తరపున ట్రైనింగ్ ఇప్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదే విధంగా ఫోటో గ్రాఫర్ లకు అవసరమైన వర్క్‌షాప్ లు నిర్వహించాలను కుంటే ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు జిల్లపెల్లి నాగరాజు, కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి తెలంగాణ శంకర్, కోశాధికారి గాయత్రి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ వలీ, నామా నరేష్, హరి నారాయణ , రవికుమార్, కార్తీక్, స్థానిక ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోంది.

**బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు**
**కూకట్ పల్లి లో మోది ఫ్లెక్సీకి పాలాభిషేకం...**



**కూకట్ పల్లి,సెప్టెంబరు 8(వార్తప్రభ) :**దేశంలో మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్న శుభసందర్భంగా కూకట్పల్లిలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన ఫ్లెక్సీకి వడ్డేపల్లి రాజేశ్వరరావు నాయకులు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల నిరుపేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. అధికార ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయనీ అన్నారు. పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదని కొనియాడారు. పండుగల సమయంలో పేద కుటుంబాలు సంతోషంగా నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయగలిగేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని వడ్డేపల్లి పేర్కొన్నారు. ఇటువంటి నిర్ణయం వల్ల ప్రతి కుటుంబానికి రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభిందని హర్షం వ్యక్తం చేసారు. మోది సుపరిపాలనకు దేశంలోని ప్రతి ఒక్కరు కూడా సంతోషం వ్యక్తపరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో దారుణం.

***సీనియర్ ప్రొఫెసర్ గోపాలరాజు పై చాకుతో దాడి చేసిన విద్యార్థి.***
***ప్రొఫెసర్ గోపాలరాజును వైద్య చికిత్స నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిన ట్రిపుల్ ఐటీ అధికారులు.***



**నూజివీడు సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ట్రిపుల్ ఐటీలో ఏం టెక్ 1వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి వినయ్ పురుషోత్తంల్యాబ్ చివరి పరీక్షలకు హాజరు సరిపోకపోవడంతో పరీక్షలకు హాజరు కావద్దని నోటీస్ ఇచ్చిన ట్రిపుల్ ఐటీ అధికారులు. ఈ రోజు ల్యాబ్ పరీక్షకు అనుమతించాలని విద్యార్థి కోరగా, అనుమతించకపోవడంతో ప్రొఫెసర్ గోపాలరాజుపై కత్తితో దాడి చేసి విద్యార్థి గాయపరిచాడు. ముందస్తు ప్రణాళికతోనే విద్యార్థి తనపై దాడి చేసినట్లు ప్రొఫెసర్ గోపాలరాజు పేర్కొన్నారు. ప్రొఫెసర్ గోపాలరాజుపై దాడి చేసిన విద్యార్థిని బంధించి పోలీసులకు తోటి విద్యార్థులు అప్పగించారు. నూజివీడు పట్టణ పోలీసులు అదుపులో తీసుకునివిచారణ చేపట్టారు..

# కాకినాడలో రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర

**ఘన స్వాగతం పలికిన ఎస్సీ సంఘాల నాయకులు**

**ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**



**కాకినాడ సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)**కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు ఎస్సీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన, రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర సోమవారం సాయంత్రం కాకినాడ పట్టణానికి చేరుకుంది. ఇంద్రపాలెం అంబేద్కర్ సర్కిల్ వద్ద స్థానిక ఎస్సీ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాదయాత్ర భానుగుడి సెంటర్ వరకు కొనసాగింది. పాదయాత్ర కు ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ప్రసంగించారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర దేశ రాష్ట్ర రాజకీయాల్లో గొప్ప మలుపులు తీసుకొస్తుందని పేర్కొన్నారు. దళితులను విభజించు పాలించు అన్న ఆలోచన మంచిది కాదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ పొరపాటు నిర్ణయం అని. దళితుల కెమిస్ట్రీ గురించి పూర్తి అవగాహన లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్గీకరణ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తెలిసో తెలియకో తప్పిదం చేశారని, తప్పిదాన్ని సరిదిద్దుకోవాలని కోరారు. రెండు రోజుల వ్యవధిలో ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. దళిత విభజన వల్ల రాష్ట్ర విభజన జరిగిందని, మన సంపద అంతా తెలంగాణకు వెళ్లిందని, మనకు సముద్రం, రాయలసీమలో రాళ్లు మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు కన్నీళ్ళతో, ఆకలితో, ఆవేదనతో, అప్పులతో, ఆందోళనతో,ఆపదలో ఉన్నారని,ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎస్సీ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందడం లేదని, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్లు నిధులు లేక, ఖాళీ కుర్చీలతో కార్యాలయాలు దర్శనమిస్తున్నాయని తెలిపారు. ఏపీలో 20 శాతం ఉన్న దళితులకు, ఏం మిగిలిందని, ఏం సాధించారు? కాకినాడ జిల్లాలో ఒక్క కోటీశ్వరుడన్న ఎస్సీల్లో ఉన్నారా...?అని ప్రశ్నించారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళితులు ఏం సాధించారు? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రతో దళితులను విభజించడం జరిగిందన్నారు. దళితులు ఐక్యంగా ఉంటే ఏమైనా సాధించవచ్చునని, కోటీశ్వరులుగా ఎదగొచ్చునని, పాలకుల కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్, ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, ఎస్సీ సంఘాల నాయకులు శివ ప్రసాద్, మేఘరాజు,సతీష్ కుమార్,బుజ్జిబాబు, అశోక్ కుమార్, సాధనాల రాజు, శ్రీనివాస్,అధిక సంఖ్యలో యువకులు, విద్యార్థులు,మహిళలు పాల్గొన్నారు.

# నూతన జిఎస్టి సంస్కరణలు - రాష్ట్ర ప్రజలకు ఆర్థిక ఊరట...

**తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...**



**అమరావతి సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ ప్రజలకు దీపావళి బోనాంజ ముందుగానే చేసిందని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ లను తగ్గించటము హర్షణీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రతి రైతుకి ప్రతి చిన్న వ్యాపారికి ఉపశమనం ఆర్థిక సంస్కరణ ఇది అని ఆయన అన్నారు. దీనివలన ఆర్థిక చైతన్యం పెరుగుతుంది వినియోగాన్ని పెంచి రాష్ట్ర మార్కెట్లో ఉత్సాహాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు మన రాష్ట్రానికి ఈ జీఎస్టీ మార్పులు ఉపాధి అవకాశాలు పెంచేలా వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచేలా ప్రజల జీవితాలలో సులబాకరం చేసేలా ఉన్నాయని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణ శైలి మెరుగుపరచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషికి ఈ సంస్కరణలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు జీఎస్టీ లో మార్పులు తీసుకురావడం వల్ల ప్రధానంగా మన రాష్ట్రానికి 6 ఉపయోగాలు ఉన్నాయని ఆయన తెలిపారునిత్యవసర వస్తువులు చవక, రైతులకు పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గడం,వ్యాపారానికి సౌలభ్యం,ఆరోగ్యం అందరికీ చేరువ,గృహ నిర్మాణ ఖర్చులు తగ్గడం,ప్రజలకు ఆర్థిక ఉపశమనం, కొనుగోలు శక్తి పెరగడం,మన రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు రోజువారి అవసర వస్తువులు (సబ్బులు, టూత్ పేస్టులు, షాంపూలు, మొ) జీఎస్టీ మినహాయించినవి చవకగా అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. వ్యవసాయ యంత్రాలు, డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్లు, ఇలా వ్యవసాయ పరికరాలు అన్నీ 5% జీఎస్టీలోకి వస్తాయని. దీనివలన రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ అయిన మన రాష్ట్రానికి ఇది గొప్ప ప్రోత్సాహం అని ఆయన తెలిపారు. ఆరోగ్య భీమా జీవిత బీమా ప్రీమియం లపై జిఎస్టి లేకపోవడం పేద మధ్య తరగతి కుటుంబాలకు ఒక పెద్ద ఉపశమని ఆస్పత్రికి ఖర్చులను తట్టుకోగల శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. ఆరోగ్య బీమా జీవిత బీమా ప్రీమియం లపై జిఎస్టి లేకపోవడం పేద మధ్య తరగతి కుటుంబాలకు ఒక్క పెద్ద శమనముగా ఆస్పత్రికి ఖర్చుకి లకు తట్టుకోగల శక్తి పెరిగిందని ఆయన తెలిపారు. సరదాగా రోజువారి వస్తువులు చౌగ్గా లభించుటకు రైతులకు పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గటము మధ్యతరగతి కుటుంబాలు గృహ పరికరాలు సులభంగా కొనుగోలు చేయటం అంటే ఎన్నో సంస్కరణలకు డబల్ ఇంజన్ సర్కారు ఆద్యం పోసిందని ఆయన తెలిపారు. ఇందుకు ప్రధానంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ కృతజ్ఞతలు తెలుపుతుందని పాతర్ల రమేష్ అన్నారు.

# దానగుడెం లోజరిగిన దాడిని ఖండించిన కూటమి నాయకులు.



**కైకలూరు సెప్టెంబర్ 8 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గ కూటమి నాయకులు సీతారామ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కమ్మిలి విఠల్ రావు మాట్లాడుతూ, దళితులపై దాడి చేయడం తగదని నియోజకవర్గ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు చెప్పిన విధంగా ఎటువంటి వారైనా తప్పు చేసిన వారికి ఖచ్చితంగా శిక్ష పడుతుందని చెప్పిన విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. టిడిపి నాయకులు త్రినాధ రాజు మాట్లాడుతూ దోషులకు కూటమి నాయకులు ఎవరు అండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చలపతి మాట్లాడుతూ జనసేన పార్టీ ఇటువంటి వాటిని ఎప్పటికీ ప్రోత్సహించదని జనసేన పార్టీ తరపున ఈ విషయాన్ని ఖండిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అదేవిధంగా నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాళోజీ కథల పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి జూపల్లికృష్ణా రావు



**హైదరాబాద్ :సెప్టెంబర్ 8 (వార్తా ప్రభ)** తెలంగాణ సాహిత్య ఆకాడమీ ఆధ్వర్యంలో ప్రచురించిన పద్మభూషణ్ కాళోజి నారాయణరావు రచించిన కథల పుస్తకాన్ని సోమవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సాంస్కృతి క, పర్యాటక, ఎక్సైజ్ పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో కాళోజి సాహిత్యానికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. నా గొడవ అనే పుస్తకంలో ఆయన రాసిన కవిత్వమే కాకుండా సాహిత్యం లోని అనేక అంశాలను ఆయన స్పృశించారని, తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషి కూడా గొప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం ఎంతో శుభ సూచకమని, ఇంతటి గొప్ప సాహిత్యవేత 111వ జన్మదిన సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కాళోజీ కథల పుస్తకాన్ని తీసుకురావడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి, కవి యాకుబ్ , ఈమని శివనాగిరెడ్డి, ముచ్చర్ల దినకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# అన్నదాత పోరుబాట ను జయప్రదం చేయండి

**-చెరుకూరి శ్రీనివాసరావు**



**జి.కొండూరు: సెప్టెంబర్ 8 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ఎరువుల బ్లాక్ మార్కెట్ పై రైతులకు అండగా, రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని కోరుతూ నేడు మాజీమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరంనియోజకవర్గ కన్వీనర్ జోగి రమేష్ ఆధ్వర్యంలో చేపట్టనున్న అన్నదాత పోరుబాట ను జయప్రదం చేయాలని వైసీపీ విభాగం జి.కొండూరు మండల రైతు కన్వీనర్, జి.కొండూరు మండలంలోని కవులూరు గ్రామానికి చెందిన చెరుకూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు జోగి రమేష్ సారధ్యంలో అన్నదాత పోరుబాట నిరసన కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నుంచి నందిగామ ఆర్డిఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్లి నియోజకవర్గ కన్వీనర్ జోగి రమేష్ ఆర్డీవో కి వినతి పత్రం అందజేస్తారని తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసినందిగా శ్రీనివాసరావు కోరారు.

# సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో వృద్ధులు

**(సి.హెచ్. ప్రతాప్)**

ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకొని సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. రిటైర్ అయిన ఉద్యోగులు, పెన్షన్ పొందేవారు లేదా స్వతంత్రంగా పొదుపులు చేసినవారు ప్రధానంగా నేరగాళ్ల కంట్లో పడుతున్నారు. వీరి నమ్మకం, పరిమిత డిజిటల్ అవగాహనను ఉపయోగించుకుంటూ మోసగాళ్లు లక్షల రూపాయలు దోచుకుంటున్నారు. ఒక కేసులో 63 ఏళ్ల రిటైర్డ్ వ్యక్తికి వాట్సాప్ ద్వారా మోసగాళ్లు ఆర్థిక సంస్థ ప్రతినిధులమని నటించి ఐపివో షేర్ల ఆఫర్లు చూపించారు. మొదట చిన్న మొత్తాలు అడిగి నమ్మకం పొందిన తరువాత, పెద్ద మొత్తాలు బదిలీ చేయింపజేసి చివరికి బాధితుడి మొత్తం పొదుపులు తస్కరించారు. సైబర్ క్రైమ్ అధికారుల ప్రకారం నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్లు, క్లోన్ కస్టమర్ కేర్ నంబర్లు, ప్రొఫెషనల్ ఆర్థిక పదజాలం వాడుతూ నమ్మకాన్ని కలిగిస్తారు. చాలా మంది బాధితులు మోసమని గ్రహించే సమయానికి పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోతారు. ప్రత్యేకంగా రిటైర్డ్ వృద్ధులు ఎక్కువగా లక్ష్యమవుతున్నారు. వీరిని ఫోన్ కాల్స్, ఇమెయిల్స్, వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా సంప్రదించి, నెమ్మదిగా నమ్మకం కలిగించి చివరికి మోసపూరిత ఆఫర్లలోకి లాగుతారు. అధిక లాభాలు ఇస్తామని చెప్పే ఆఫర్ ఎక్కువగా ఉచ్చు మాత్రమే అని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిలో వృద్ధులు అప్రమత్తంగా ఉండాలి. అనవసరంగా వచ్చిన ఆఫర్లను నమ్మకూడదు. తెలియని ఖాతాలకు డబ్బు బదిలీ చేయరాదు. పెట్టుబడి పెట్టేముందు ఆర్థిక ప్లాట్‌ఫారమ్ నిజస్వరూపం తప్పనిసరిగా ధృవీకరించాలి. కుటుంబ సభ్యులు కూడా వృద్ధులకు డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించి, అవసరమైనప్పుడు సహాయం చేయాలి. టెక్నాలజీ సౌలభ్యం వరంగా మారాలంటే జాగ్రత్తగా వాడాలి. అజాగ్రత్తగా వాడితే అది పెద్ద శాపంగా మారే ప్రమాదం ఉంది.

# ఉత్తమ ట్రైనీ ఆఫీసరుగా సత్యానంద!!

**విద్యా బోధనలో, పరిశోధనలో ప్రతిభకు పట్టం**
**రాజధానిలో మెరిసిన తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత**
**ప్రశంసా పత్రం అందించిన కార్మిక శాఖ మంత్రి వివేక్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**సోమవారం హైదరాబాదులోని కె.ఎల్.ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకల సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డుల పేరిట టీ గేట్ టీమ్ బృందంలోని స్పెషల్ ఆఫీసర్స్, వైస్ చైర్మన్, ప్రిన్సిపల్స్, ట్రైనింగ్ ఆఫీసర్స్, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్స్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లకు కార్మిక శాఖ మంత్రి కార్యక్రమం ముఖ్యఅతిథి డాక్టర్ వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందించినారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన శ్రీరాంపూర్ ఐటిఐ కళాశాలలో అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసరుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మక సత్యానందను ఉత్తమ ట్రైనీ ఆఫీసరుగా ఎంపిక చేసి ఎక్సలెన్స్ అవార్డును అందించారు. అవార్డు రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, స్టూడెంట్స్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం ఎన్నికల సందర్భంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన తల్లోజు శ్రీనివాస్ ఆచారి, లక్ష్మణ్ రావ్



**జగద్గిరిగుట్ట సెప్టెంబర్ 8, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల నగార మోగింది. అందులో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు,9వ తేది నామినేషన్ల ఉపసంహరణ, 14వ తేదీన ఎన్నికల ప్రక్రియ, గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుంది. అందులో భాగంగా సంక్షేమ సంఘం ఎన్నికలకు సంబంధించి ఆదివారం నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఇందులో భాగంగా స్థానిక నివాసి తల్లోజు శ్రీనివాస్ ఆచారి అధ్యక్ష పదవికి,లక్ష్మణ్ రావ్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్షేమ సంఘం ఎన్నికల్లో స్థానిక కాలనీ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధానంగా రాజీవ్ గృహకల్ప సముదాయంలో చాలకాలంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కారించి ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నెలరోజుల్లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. దాంతో పాటు కాలనిలో నెలకొన్న డ్రైనేజీ, విద్యుత్ వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయాల అభివృద్ధి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు పరిష్కరించని యెడల స్వచ్ఛందంగా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. కాబట్టి నమ్మకంతో తమ క్యార్డర్ ని గెలిపించాలని కాలనీ ప్రజలను అభ్యర్థించారు.

# వైకాపా జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాగులు మీరా కు అభినందనలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):**వైఎస్ఆర్ సిపి ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పఠాన్ నాగులు మీరాకు పార్టీ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. పార్టీ ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసారు నాగులు మీరా. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రమేష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మస్తాన్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో లో మైనార్టీలకు ప్రాముఖ్యం ఉంటుందని అన్నారు. ఇదే విధంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ను కలిసిన ప్రవాస ఆంధ్రుడు నాగిడి అనిల్ కుమార్....



**కృత్తివెన్ను,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** గల్ఫ్ దేశాలలో నివాసం ఉంటూ, భారతదేశం నుంచి పనులనిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి పని చేస్తున్న వారి సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్న కృత్తివెన్ను మండలం గరిసిపూడి గ్రామానికి చెందిన నాగిడి అనిల్ కుమార్, ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ భేటీ సందర్భంగా అనిల్ కుమార్ ప్రత్యేకించి గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక్కడ ఉన్న మోసపూరిత ఏజెంట్ల పై కఠిన నియంత్రణ చర్యలు తీసుకుని వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి కి నాగిడి సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక ఆతిథ్య రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు అనేకమంది ప్రవాస భారతీయులు సిద్ధంగా ఉన్నారని సీఎంకు తెలియజేశారు. ప్రభుత్వం వారికి ప్రత్యేక రాయితీలు అందిస్తే మరింత మంది ఔత్సాహికులు పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు నాయుడుకి,నాగిడి తెలియజేశారు. తమ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు నాగిడి అనిల్ కుమార్ ను గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న భారతీయుల సమస్యల పట్ల పోరాడడాన్ని గరిసిపూడి సర్పంచ్ నాగిడి నాగార్జున ప్రత్యేకంగా అభినందించారు....

# భానుసంచా పేలి ప్రమాదానికి గురైన వారిని తక్షణం ఆదుకోవాలి

**-ప్రభుత్వానికి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి**

**విజయవాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఉదయగిరి నియోజకవర్గం, అప్ప సముద్రం గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమంలో బాణాసంచా కాలి ప్రమాదానికి గురైన వారిని తక్షణమే ఆదుకుని వారికి మెరుగైన చికిత్స అందించి 25 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని అఖిల భారత యాదవ మహాసభ జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. అలానే ఇలాంటి సంఘటనను ప్రేరేపించిన, బాధ్యులు అయిన వారిపై కఠినమైన సెక్షన్లు పెట్టీ శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని, లేనిపట్ల ఇలాంటి సంఘటనలపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ దీనిపై స్పందించి చొరవ తీసుకుని న్యాయం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.

# గొల్లముడి గ్రామ సొసైటీ లో కొరత లేకుండా రైతులకు ఎరువులు

**-సొసైటీ చైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు**



**నందిగామ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని గొళ్ళముడి గ్రామం లో సొసైటీ వద్ద యూరియ, డీఏపీ. ఎరువులను రైతులకు సొసైటీ ఛైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు సోమవారం పంపిణీ చేశారు. యన్టీఆర్ జిల్ల సొసైటీ రిజిస్టర్ కిరణ్ కుమార్ గొళ్ళముడి గ్రామ సొసైటీ లోని ఎరువులను రైతులకు పంపిణీ చేస్తున్న తీరును , రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ఎరువులు అవసరమైన గొళ్ళముడి గ్రామానికి చెందిన రైతులు సొసైటీ వద్దకు వచ్చి తమకు కావలసిన ఎరువులను తీసుకొని వెళ్ల వచ్చని తెలియజేశారు. రాజకీయాలకు తావు లేకుండా రైతులందరికీ ఎరువులు అందజేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందే దానికి సహకరించిన జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం వారికి సొసైటీ ఛైర్మన్ గాడిపర్తి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్ల సొసైటీ రిజిస్టార్ కిరణ్ కుమార్, నందిగామ మండల తెదేపా ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు ( బుజ్జి), తొర్రగుడిపాడు గ్రామ సర్పంచ్ చెరుకూరి హైమారావు, మాజీ ఎంపీపీ.మన్నెం కళావతి, బత్తిన రవి, మాగల్లు సొసైటీ ఛైర్మన్ అప్పారావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మం॥ చౌటపల్లి శాఖ గ్రంధాలయం నందు గ్రంథాలయాధికారి రత్న చంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమం నిర్వహించడమైనది. అక్షరం నేర్చుకోవడం వలన మనం మన సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లవచ్చని రత్నచంద్ర చెప్పారు. అక్షరం అమ్మవంటిదని, అమ్మ ప్రపంచాన్ని పరిచయం చేస్తే అక్షరం సమాజాన్ని పరిచయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కు తిలకదారణ బహిరంగ వేలం ను వాయిదా వేసిన ఆలయ ఈఓ



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు భక్తులకు తిలకధారణ చేయు లైసెన్సు హక్కునకు ది.19.09.2025న నిర్వహించ తలపెట్టిన బహిరంగ వేలమును అనివార్య కారణముల వలన వాయిదా వేయడమైనదని ఆలయ ఉప కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన



**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** స్థానిక దొండపాడు కాలనీలో గల కొత్తగా నిర్మిస్తున్న శ్రీకాళహస్తి కాలనీలోని శ్రీ దుర్గా శక్తి మాత ఆలయ ప్రాంగణం నందు ప్రతి నెల మొదటి ఆదివారం జరుగు అమ్మతో భోజనము కార్యక్రమం భాగంగా శ్రీ ద్వారకా సాయి సేవా సమితి భక్తులు, సభ్యుల సహాయ సహకారాలతో 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సీతారామస్వామి ఉపాధ్యక్షుడు మరీదు శ్రీనివాసరావు, కోశాధికారి లక్ష్మి ఢిల్లేశ్వరరావు దంపతులు అరుణ తోట ప్రసాద్ హేమ సుందర్ రావు సురాభత్తులు వెంకటలక్ష్మి భాగవతుల కళ్యాణ్ చక్రవర్తి ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఇదే సందర్భంలో మా భక్త బృందము గీత భవన్ రోడ్డులో కూడా అన్నదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యంతము గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, ప్రొఫెసర్ డాక్టర్ నవీన్ కుమార్ పర్యవేక్షణలో కమిటీలోని రవి దంపతులు ఇతర ముఖ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము వెంకటేశ్వరరావు దంపతులు అలాగే శ్రీ కృష్ణ యాదవ సమితి సభ్యులు శ్రీకృష్ణ యాదవ్ (అన్నపూర్ణ హోమియో క్లినిక్) లు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కార్యక్రమంలో భాగంగా అమ్మవారి నామాలతో గోవింద నామాలతో ప్రాంగణము హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 600 మంది పైగా భోజనం చేయడం గావించారు.

# పుల్లూరు లో హోమియోపతి హాస్పిటల్ ను తక్షణం ప్రారంభించాలి

**-సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్**



**మైలవరం,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ హోమియోపతి హాస్పిటల్ గత 6 నెలలుగా మూతబడి పడిందని,తక్షణమే హోమియోపతి హాస్పిటల్ ను ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పుల్లూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో హోమియోపతి హాస్పిటల్ ఓపెన్ చేయాలంటూ ఆసుపత్రి ఎదుట సోమవారం ఉదయం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ హోమియోపతి హాస్పటల్ తీయకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా రని అన్నారు. ఇక్కడ ఎంతోమంది హోమియోపతి వైద్యం మీద ఆధారపడి ఉన్నారని,హోమియోపతి హాస్పిటల్ వారికి అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో మూడు మండలాల ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులకు ఇదే హోమియోపతి హాస్పిటల్ నుంచి మందులు తీసుకుంటున్నారని తెలిపారు. 6నెలలుగా హాస్పిటల్ తెరవక పోయినా సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారు లు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. కనీసం అటెండర్ కూడా లేక హాస్పటల్ కి తాళాలు వేసి ఉంచడమంటే ఇది ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని సుధాకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని హాస్పటల్ ను ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, రావూరి రమేష్, ధనలక్ష్మి, ఏ.కొండూరు మండలం సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆళ్ళ అమ్మిరెడ్డి, లక్ష్మయ్య, సిహెచ్ సుబ్బారెడ్డి,లంక వెంకటేశ్వరావు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం..

## -రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా॥ కళ్యాణ్ చక్రవర్తి






**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఆర్ఐ 3020) డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి గుడివాడ రోటరీ క్లబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో రోటరీ ముందుంటుందని, అటువంటి కార్యక్రమాలన్నిటిలోకి ముఖ్యమైనది పల్స్ పోలియో అన్నారు. ఈ క్రమంలో కార్యక్రమాలను చేసే గుడివాడ రోటరీ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. సంవత్సరాంతంలో అధిక సంఖ్యలో అవార్డులు పొందడం గుడివాడ ప్రత్యేకత అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, అధ్యక్ష కార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి కిరణ్ బాబు లు పూర్వ అసిస్టెంట్ గవర్నర్లు వి రామకృష్ణ, బి శంకర్రావు, పూర్వ అధ్యక్షులు ఏ సుబ్రహ్మణ్యేశ్వర రావు, వి రామకృష్ణ, కార్యక్రమ కౌన్సిలర్ డాక్టర్ పి విశ్వేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జి నరేష్ పలువురు రోటరీ సభ్యులు పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేశారు.

# ఘనంగా 'పామర్తి' 103వ జయంతి వేడుకలు



**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** నిద్రపోతూ కనేది కల, కళ్ళతో అభినయించేది కళ అటువంటి కళారంగం ద్వారా దేశసేవ ప్రధానంగా జాతీయ ఉద్యమాలకు తోడ్పడి, ఎంతో మందికి కళారంగంలో జీవితాన్ని ప్రసాదించిన మహానుభావుడు పామర్తి సుబ్బారావు అని ప్రభాకర నాట్యమండలి కార్యదర్శి మట్టా రాజా, ప్రముఖ రేడియో అర్టిస్టు మాడుగుల రామకృష్ణ లు అన్నారు. మంగళవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో ప్రభాకర నాట్యమండలి అధ్వర్యంలో పామర్తి సుబ్బారావు 103వ జయంతి వేడుకలు నిర్వహించి అయన విగ్రహానికి నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో మన్నే శ్రీనివాస్, వంగా వంశీ, డిఆర్బీ ప్రసాద్, సత్యనారాయణబాబు, మాటూరి రంగనాథ్, లీలా అజయ్, సయ్యద్ గఫార్, యలమర్తి కోటేశ్వరరావు, పలువురు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గరికపాటికి ఘననివాళి !



**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఎందరో రంగ స్థల సినీ కళా కారులను ఆంధ్ర దేశానికి అందించిన ఆంధ్రప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు డా"గరిక పాటి రాజారావు ధన్యజీవి అని పలువురు వక్తలు నివాళులు అర్పించారు. స్థానిక సుందరయ్య భవనం లో సాహితీ ప్రవంతి ఆధ్వర్యంలో డాక్టర్ గరికపాటి రాజారావు 62వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాహితీ ప్రవంతి అధ్యక్షులు సురేంద్ర అధ్యక్షత వహించారు. ముందుగా డాక్టర్ రాజారావు చిత్రపటానికి సాహితీ ప్రవంతి కోశాధికారి రంగస్థల నటులు యలమర్తి కోటేశ్వరరావు పుష్పమాల వేసి నివాళులర్పించారు. రంగస్థల నటులు అవిర్నినేని వెంకటేశ్వరరావు, వల్లభాపురపు కృష్ణ కిషోర్, అభ్యుదయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపిరెడ్డి ఐద్వా నాయకురాలు పి రజిని, కొమ్ముల సురేష్ గానుగల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోట్సుల పంపిణీ...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** మండలంలోని పెంజెంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులు పీఏసీఎస్ అధ్యక్షుడు బొప్పన శివప్రసాద్ సోమవారం నోడ్సులు, పెన్ ఫ్యాకెట్స్ అందజేశారు. విద్యార్థులకు సుమారు రూ.8వేలతో ఈ పుస్తకకాలు, పెన్ ఫ్యాకెట్స్ శివప్రసాద్ అందజేశారని హెచ్ఎమ్ కె.మహాలక్ష్మి తెలిపారు. అలాగే నిత్యం విద్యార్థులకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందించుట నిమిత్తం సంవత్సరం మొత్తమునకు సుమారు రూ.8వేల విరాళాన్ని సేవా దక్పథంతో శివప్రసాద్ ప్రకటించారన్నారు. ఆయనకు పాఠశాల హెచ్ ఎమ్ మహాలక్ష్మితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 15న రాష్ట్ర లేబర్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా !




**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు మేము అధికారంలోకి వస్తే రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునర్మని ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటిన బోర్డు పునర్దించకపోవడం వల్ల బౌండర్ మన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ 14 నెలల కాలంలో అనేకమంది ప్రమాదాలు లలో చనిపోవడం జరిగింది. అలాగే ధరలు విపరీతంగా పెరిగిపోయి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెల్ఫేర్ బోర్డును తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన విజయవాడ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని ధర్నా కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేపాని కొండ, గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ, గుడివాడ భవన నిర్మాణ కార్మిక సంఘం గుడివాడ పట్టణ అధ్యక్షులు ఓలేటి సీతారామయ్య, ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం గుడివాడ పట్టణ ఉపాధ్యక్షులు బండి శీను, మూడేడ్ల నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైఎస్సార్సీపీ 'అన్నదాత పోరు'..!

**● రైతాంగ సమస్యలపై వైయస్సార్ సి.పి. పిలుపు..**
**ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసన..**



**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల్ని చిన్నచూపు చూస్తోందని రైతులకు విత్తనం మొదలు అమ్మేవరకూ పూర్తి భరోసా ప్రభుత్వానిదేనని, ఇప్పుడు యూరియా కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం క్యూలైన్లో ఉండి ఇబ్బంది పడటం చూస్తున్నామన్నారు. ప్రభుత్వ తరుపున కట్టే ఇన్సురెన్స్ ఈ ప్రభుత్వం కట్టడం లేదన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో రైతుల్ని అన్ని విధాలా ఆదుకుంటే, కూటమి ప్రభుత్వం మాత్రం రైతు సమస్యలపై మొద్దు నిద్ర వహిస్తుందన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 9 తారీకున ఉదయం 10 గంటలకు ప్రతి ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులందరితో కలిసి రైతు సమస్యల పైన వినత పత్రాన్ని అందజస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి ఎం.వి నారాయణరెడ్డి, నందివాడ మండలం ఎంపీపీ పేయ్యల ఆదాం, వైసీపీ కృష్ణా జిల్లా జనరల్ సెక్రెటరీ కందుల నాగరాజు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కె అలీ సాహెబ్ (బాజీ), మునిసిపల్ ఎంప్లాయిస్ వింగ్ అధ్యక్షులు అడబాల అప్పారావు, నియోజకవర్గ బీసీ అధ్యక్షులు చుండూరు శేఖర్, ప్రచార విభాగం అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, చింతాడి నాగూర్, సింహాద్రి రాంబాబు, కొంకితల ఆంజనేయ ప్రసాదు, పుల్లేటికుర్తి కృష్ణారావు, షమ్ము, ఎండి కాలెహా, మాదాసు వెంకటలక్ష్మి, మూడేడ్ల ఉమా, సురేఖ, హారిక పలువురు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మెటీరియల్ పంపిణీ చేసిన డాక్టర్ పిచ్చయ్య



**గిద్దలూరు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదవ బజార్ నందు చదువుతున్న 10 మంది విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష వ్రాయడానికి అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధులు నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ బాషా ద్వారా సోమవారం నాడు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు గౌస్ భాష మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలల్లో పాల్గొని విజయాన్ని సాధించాలని ఆశించాలి. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధనకు కృషి చెయ్యాలని, క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యార్థులు ముందుకు సాగాలని, పాఠశాల స్థాయి నుంచి ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నారాయణ, లక్ష్మయ్య, లీలావతి, అరుణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని దాత పిచ్చయ్య ను అభినందించారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 28 అర్జీలు



**నందిగామ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** "ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాస్తవస్థితి మేరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి అని ఆర్డీవో కే బాలకృష్ణ అధికారులను సూచించారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 28 ఫిర్యాదులు అందినట్టు బాలకృష్ణ తెలిపారు. ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆర్డీఓ అన్నారు. రెవెన్యూ శాఖ 10,సర్వే విభాగం 7,వెల్ఫేర్ - 2,పోలీస్ - 2,మున్సిపాలిటీ - 1,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ - 1,పంచాయతీ రాజ్ - 2,ఎండోమెంట్స్-1,సివిల్ సప్లయ్ 1,ఎక్సైజ్ 1 మొత్తం 28 విద్యార్థులను ఆయా అధికారులకు ఆర్డీఓ కార్యాలయం నుండి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఆరు గ్రీవియన్స్ అప్లికేషన్స్..



**గుడివాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** సోమవారం గుడివాడ పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమములో ప్రజల నుండి మొత్తం 6 (ఆరు) గ్రీవియన్స్ అప్లికేషన్స్ అందినట్లు మునిసిపల్ కమీషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. ఇందులో టిడ్కో కు సంబంధించి ఒకటి, ఆక్రమణలకు సంబంధించి రెండు, సి.సి.రోడ్లుకు సంబంధించి రెండు మరియు ఇంటి పన్ను పేరు మార్పుకు సంబంధించి ఒకటి అప్లికేషన్ ఉన్నాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అస్సిస్టెంట్ కమీషనర్ పి శ్రీనివాసరావు, మునిసిపల్ మేనేజర్ బి. నిర్మల కుమారి, అక్కౌంట్స్ ఆఫీసర్ జి.టి.నాయుడు, అస్సిస్టెంట్ సిటి ప్లానర్ వి. యేసుబాబు, సి.ఎమ్.ఎమ్ బసవేశ్వరరావు మరియు వివిధ సెక్షన్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలం లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పర్యటన

## -రైతులకు యూరియా పంపిణీ



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం పరిధిలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ,ఆర్ డి ఓ బాల కృష్ణ, వ్యవసాయశాఖ. ఏ డి భవానీ,తహసీల్దార్ శాంతి లక్ష్మి, ఏవో బి. రామ సుబ్బారెడ్డి,ఇతర అధికారులు యూరియా పంపిణీ చేశారు.ముందుగా కొనకంచి గ్రామంలో కలెక్టర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవుట్ రిచ్ ఇంటింటికీ యూరియా వాడకం అనే పథకాన్ని రైతుల ఇంటి వద్దకు వెళ్లి వివరించారు. తాసిల్దార్ శాంతిలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు పెనుగంచిప్రోలు మండలంలోని తోటచెర్ల,ముచ్చింతల కొనకంచి మరియు పెనుగంచి ప్రోలు గ్రామాలలో యూరియా పంపిణీ చేశామన్నారు.అలాగే రైతులకు సూచనలిస్తూ ఏదైనా ఒక పంటను వేసిన తరువాత ఎకరానికి 30కేజీ లు, మరల 30 రోజుల తరువాత 30 కేజీ లు, మరల 60 రోజులు తరువాత 30 కేజీ లు వాడాలన్నారు. 2 మరియు 3 దఫాలలో ఉప యోగించే నానో యూరియా ఒక్క అర లీటరు,ఒక్క బస్తా యూరియా తో సమానం కనుక నానో యూరియా వాడకం పెంచాలని తెలిపారు. అదేవిధంగా రానున్న రోజుల్లో యూరియా కొరత ఉండదని ఇంకా అధికంగా యూరియా దిగుమతి చేసుకుంటున్నామని, వెంటనే పంపిణి కూడా చేస్తామని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఒక విజ్ఞప్తి తెలియ జేశారు యూరియా వాడకాన్ని శాస్త్రవేత్తలు తెలిపినట్లుగా ఎకరానికి 30 కిలోల చొప్పున వాడితే దిగుబడి పెరుగుతుందని, అదేవిధంగా రానున్న రోజుల్లో యూరియా వాడకం ఎక్కువైతే భూమి సారవంతంగా ఉండదని అందుచేత యూరియా వాడకాన్ని తగ్గించుకొని రానున్న భావితరాలకు బంగారు బాట వెయ్యాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యత లేని కూరగాయలు...

## పట్టించుకోని అధికారులు





**కంకిపాడు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** నాణ్యమైన కూరగాయలు తక్కువ ధరకు వినియోగదారులు కొనుగోలు చేయడానికి, రైతులు తమ పండించిన పంట దళారులతో ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులు అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన రైతుబజారు లక్ష్యం నెరవేరుతుందా అంటే..... ప్రశ్నార్ధకంగా మారింది. దీనికి కారణం అధికారులు పర్యవేక్షించి, పట్టించుకోకపోగా వినియోగదా రుడు ఫిర్యాదు చేస్తే పరుశు పదజాలంతో మాట్లాడటం, వినియోగదారుడుతో దురుసుగా ప్రవర్తించడం. వినియోగదారులను విస్మయానికి గురిచేస్తుంది. కొనుగోలుదారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎవరికి చెప్పాలో తెలియక కూరగాయలు కొనకుండా వెను తిరుగుతున్నారు. అధికారులు తీరుతో కూటమి ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధికి మచ్చ తెచ్చే విధంగా ఉందని కూటమి నాయకులు నుంచి బాహాటంగా విమర్శలు వెల్లి వెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన కంకిపాడులో బంగ్లా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు బజారులో చుట్టుప్రక్కల 20 గ్రాముల ప్రజలు, ఇతర ప్రాంతాల వారు వ్యాపారం ఉద్యోగం వివిధ అవసరాల నిమిత్తం వచ్చినప్పుడు నాణ్యమైన కూరగాయలు తక్కువ ధరలో రైతు బజార్లో దొరుకుతాయని ఆశతో కొనుగోలు చేయడానికి వస్తుంటారు. రైతుల ముసుగులో ఉన్న విక్రయదారులు అన్ని రకాల కూరగాయలను గ్రేడింగ్ చేసి నాణ్యమైన కూరగాయలను పక్కన పెట్టి. ఎక్కువ ధరకు చిరు వ్యాపారులకు, అధికారి చెప్పిన వాళ్లకు అమ్ముతారు. దుకాణాలలో నాణ్యత లేని కూరగాయలను సామాన్లు కొనుగోలు చేసుకోవాలి. ధరకు తగ్గ నాణ్యత కూరగాయలు లేవని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా చెబుతారు. అక్కడ అధికారికి ఫిర్యాదు చేస్తే వినియోగదారుడుపైనే దుర్భాషలాడుతారు. దీనికి నిదర్శనంగా వినియోగదారుడు టమాటాలు కొనుగోలు చేయటానికి దుకాణానికి వెళితే టమాటాలు పండిపోయి, కమీలిపోయి, కుళ్లటానికి సిద్ధంగా ఉన్న టమాటాలు ఉన్నాయి. బాగోలేదని ప్రశ్నిస్తే దుకాణదారుడు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఇదే విషయాన్ని అక్కడ ఉన్న అధికారిని అడిగితే ఇప్పుడు వరకు అందరూ కొనుక్కున్నారు నీకు ఒక్కడికే బాగోలేదా అంటూ పరుశు పదజాలంతో, దుర్భాషలాడుతూ చిందులేశాడు, బాగున్న టమాటాలు పక్కన ఉంచారు ఎందుకని ప్రశ్నిస్తే???. తర్వాత పోసి అమ్ముతారు నీకు ఎందుకు అనే విధంగా వ్యవహరించిన తీరు వినియోగదారుడు మారు మాట్లాడకుండా వెనుతిరిగారు. ఈ అధికారి తీరుపై సోషల్ మీడియాలో వరుస కథనాలు వస్తున్న పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, అధికారులు అండదండలు ఉన్నాయని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లి వెతుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అధికారుల పనితీరును పర్యవేక్షించి చర్యలు తీసుకోకపోతే కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే పై ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని పార్టీ నాయకుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి.

# బాలికల పాఠశాల లో స్వామి గోపాల రావు సొంత నిధుల తో కళావేదిక పనులు





**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు ధర్మ, విద్యాదాత ఆర్య వైశ్య ప్రముఖులు స్వామి గోపాలరావు పెనుగంచిప్రోలు స్వామి పుల్లయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాలలో కళావేదిక పనులను సొంత నిధులతో సోమవారం ప్రారంభించారు. ఆదివారం నాడు చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని ఉదయమే ఇసుక తోలించిన ఆయన సోమవారం నాడు నిర్మాణ పనులను ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు తో కలిసి మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేసిన పనుల గురించి ఉపాధ్యాయులు చెప్పారని, తన మనసుకు నచ్చే విద్య అభివృద్ధి కోసం తాను సొంత నిధులను ఖర్చు పెడతానని తెలిపారు. చక్కగా చదువుకున్న అభివృద్ధిలోకి రావాలని పిల్లలకు ఆశీస్సులు అందజేశారు. సోమవారం స్వామి గోపాలరావు పుట్టినరోజు కూడా కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరికీ తీపి పదార్థాలు పంచిపెట్టడం జరిగింది. హెచ్ఎం నక్కా బాబురావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గోపాలరావు ను ఘనంగా సన్మానించారు.అలాగే స్వామి పుల్లయ్య కుమారులు స్వర్గీయ స్వామి మల్లి కార్జున రావు, విద్యావేత స్వామి గోపాల రావు గార్ల స్థలవిరాళం, నిర్మాణ వ్యయ వితరణలో ఏర్పడిన స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధి కీ అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు. వివిధ సౌకర్యాలను సమాజ సహకారం తో, ప్రభుత్వం నిధుల తో, ప్రజా ప్రతినిధుల సౌజన్య ము తో కల్పించడానికి కృషిచేసే ప్రక్రియ లో పాత్రికేయ సోదరులు సహకరించాలని స్వామి గోపాల రావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు నక్క బాబురావు లు కోరారు.

# ఠాగూర్ గ్రంథాలయంలో ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం..



**విజయవాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ది ఠాగూర్ గ్రంథాలయంలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించబడేను. ముఖ్యఅతిథిగా విచ్చేసిన 8 వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ అంతర్జాతీయ అక్షరాస్యత దినో త్సవం ముఖ్య ఉద్దేశం ఏమనగా అక్షరాస్యతను వ్యక్తులు సంఘాలకు అందించటం, ఇది పిల్లల్లో విద్య పైనే కాకుండా వయోజనులపై కూడా ఉంటుందన్నారు. ఒక వ్యక్తి ఏ భాషలోనైనా చదవటం, రాయడం చేయగలిగితే అక్షరాస్యుడుగా పరిగణించబడతాడన్నారు. ఏడు సంవత్సరాల పైబడిన జనాభాలో ఇంకా సుమారు 20% నిరక్షరాస్యులుగా ఉన్నారనీ, అందులో వయోజనులు ముఖ్యంగా స్త్రీలు ఎక్కువ అన్నారు.వారికి వయోజన విద్యా కార్యక్రమాల ద్వారా అక్షరాస్యులుగా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద స్వచ్ఛంద సంస్థల మీద ఉందినీ, అందులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమానికి ఠాగూర్ గ్రంథాలయానికి విచ్చేసి మహిళలు కూడా గ్రంథాలయానికి వచ్చి అక్కడ ఉన్న పుస్తకాలను చదవటం ద్వారా జ్ఞానాన్ని పొంది వారి పిల్లల్ని కూడా ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తూ ఠాగూర్ లైబ్రరీకి ఎప్పుడు నా సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. విద్యార్థి వికాస వాహిని సేవా సంస్థ అశ్వసన ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను విద్యార్థులు విజయవాడ పౌరులు సందర్శించారు గ్రంథాలయ అధికారి రమాదేవి మాట్లాడుతూ పుస్తక పట్టణానికి వయోజన విద్యకు జ్ఞాపక శక్తికి వ్యక్తిత్వ వికాసానికి చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి విజయవాడ పౌరులు విద్యావంతుల సహకారాన్ని కోరారు. ఈ సందర్భముగా గ్రంథాలయాధికారి అనేక విధాల సహకరిస్తున్న విద్యార్థి వికాస వాహిని వ్యవస్థాపకులు వేములపల్లి కేశవరావు ని, కార్పొరేటర్ ఉష రాణి ని దృశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, రామారావు, రమణి, విజయ గ్రంథాల సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

# వై.ఎస్.జగన్ స్ఫూర్తితో సేవాబాట...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో సామాజిక సేవలను చేయనున్నామని తీట్ల లలితమ్మ ఫౌండేషన్ అధినేత, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తీట్ల వీరయ్య అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డిని కలిసి డాక్టర్ వీరయ్యతో పాటు తీట్ల రాజా సందీప్ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. సమాజంలో పేద, అణగారిన, వెనుకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత వై.ఎస్.జగన్‌కే దక్కుతుందని వీరయ్య కొనియాడారు.

# పల్నాడు జిల్లా బీసీ విభాగం (ఇన్చార్జి) పరిశీలకుడి గా బత్తుల



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ రమేష్ యాదవ్ సూచనలతో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు ఆశీస్సులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెనుగంచిప్రోలు కు చెందిన బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం పల్నాడు జిల్లా (ఇన్చార్జి) పరిశీలకుడిగా సోమవారం నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపత్రం అందినట్లు బత్తుల రామారావు తెలిపారు.

# గణేష్ ప్రెస్ రాధాకృష్ణ మృతి

## -ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సహా పలువురు సంతాపం



**చల్లపల్లి/అవనిగడ్డ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** చల్లపల్లి గ్రామ ప్రముఖులు, స్థానిక గణేష్ ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు వక్కలగడ్డ రాధాకృష్ణ (62) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. రాధాకృష్ణ సుదీర్ఘ కాలం నుంచి గ్రామంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకునిగా ఈ ప్రాంత ప్రజలకు చిరపరిచితులు. రాధాకృష్ణ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక ప్రధాన సెంటర్ సమీపంలో ఉన్న గణేష్ ప్రెస్ వద్ద రాధాకృష్ణ భౌతికకాయాన్ని బంధుమిత్రుల సందర్శనార్థం ఉంచారు.టిడిపి నేత సజ్జా చలపతి రావు,ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ప్రముఖులు కస్తూరి ప్రసాద్, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, తదితర అధికార, అనధికార ప్రముఖులు రాధాకృష్ణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# ఏపీలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ... టీటీడీకి కొత్త ఈవో

**విజయవాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ బదిలీలు జరిగాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవోగా సీనియర్ అధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. ప్రస్తుతం టీటీడీ ఈవోగా పనిచేస్తున్న శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ముఖేశ్ కుమార్ మీనా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే బాధ్యతలు చేపట్టనున్నారు.

# నేత్రదానంపై అపోహలు పోవాలి

● ముగిసిన నేత్రదాన పక్షోత్సవాలు ● వివిధపోటీల్లో విజేతలకు బహుమతులు






**విజయవాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** నేత్రదాన ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రముఖ పరిశ్రామిక వేత్త పూర్వ, లయన్స్ గవర్నర్ డాక్టర్ పుట్టగుంట సతీష్ పిలుపునిచ్చారు. స్వేచ్ఛగోరా ఐ బ్యాంక్ నిర్వహించిన నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ముగింపు సభ సోమవారం నాస్తిక కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి.సమరం అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పుట్టగుంట సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి మరణిస్తే అతని నేత్రాలను దానం చేయటం వల్లమరో ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగు వస్తుందని, నేత్రదానం గురించి అపోహలు విడనాడి వాటిని దానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. విద్యార్థులు నేత్రదాన ఉద్యమంలో భాగస్వాములు అయితే నేత్రదాన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసిన వారవుతారని సూచించారు. నేత్రదానం అన్ని దానాల్లో కంటే విశిష్టమైందని ఆయన అభిప్రాయపడ్డారు. అవగాహన రాహిత్య వల్ల నేత్రదానానికి ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. నేత్రదానం గురించి విస్తృత ప్రచారం జరగాలని ఆయన సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ ఈ .చిట్టిబాబు మాట్లాడుతూ అమూల్యమైన నేత్రాలను బుగ్గిపాలు, మట్టి పాలు చేయొద్దని మరణించిన నేత్రాలతో మరో ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించే అవకాశం జారవిడుచు కోవద్దని అన్నారు. డాక్టర్ జి సమరం మాట్లాడుతూ నేత్రదానంపై స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ నిర్వహించే కార్యక్రమాలను వివరించారు.నేత్రదానంపై స్వేచ్ఛ గిరా ఐ బ్యాంక్ విస్తృతంగా ప్రచారం చేస్తుందని ప్రతి ఏటా పక్షోత్సవాలు నిర్వహిస్తుందని తెలిపారు.. ఎంతోమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నేత్రాలను దానం చేస్తున్నారని వాటిని చూపులేని ఎంతోమందికి కొత్త జీవితాన్ని ప్రసాదించటానికి సాధ్యమవుతుందని అన్నారు . పక్షోత్సవాల ముగింపు సభలో నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు అతిథుల చేతి మీదగా చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా గోరా ఐ బ్యాంకు తమ పెయింటింగ్ పోటీలకు న్యాయం నిర్ణయతలుగా వ్యవహరించిన కళాసాగర్ ,పాటల పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన సూర్యనారాయణ, మల్లిక్ లను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ దీక్ష ,ఇన్నర్ విల్ క్లబ్ విజయవాడ అధ్యక్షురాలు గంగా, మేనేజర్ రవికుమార్, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి రశ్మి, నియంత, హరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సేవా తత్పరతకు ఐకమత్యం తోడవ్వాలి



**కంకిపాడు,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికపరంగా ఎంతో ఉన్నతమైన స్థానంలో ఉన్న ఆత్మీయ పలకరింపులకు, నిత్య అవసరాలకు, కనీస అవసరాలు తీర్చే ఆత్మీయులు అందుబాటులో లేని వారికి తోటి కమ్మవారికి అండగా ఉండేందుకే కమ్మ సేవా సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులోని పాత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కమ్మ సామాజిక వర్గీయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి కిషోర్ బాబు మాట్లాడుతూ కంకిపాడులో కమ్మ సేవా సంఘం ఏర్పాటు యొక్క ఆవశ్యకతను గురించి వివరించారు. సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధి సాధించినా మూలాలు మర్చిపోకూడదన్నారు. తమ సామాజిక వర్గ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకుంటూ ఇతర సామాజిక వర్గాల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాలన్నారు. కాకుమాను రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో కమ్మ సామాజిక సేవా సంఘాలు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు, వారి చూపిన దారులోని నూతనంగా ఏర్పాటు చేసే కమ్మ సేవా సంఘం అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సామాజిక సంఘం ప్రతినిధులు కొత్తపల్లి సీతారామ ప్రసాద్, శివకుమార్, బొప్పిడి శివరామకృష్ణ, అన్నే రామారావు, ప్రొఫెసర్ యార్లగడ్డ రామకృష్ణ, వీరమాచనేని రఘురామకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ కల్యాణ మండపంలో గాంధీ శిల్ప్ బజార్

● లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీ ప్రదర్శన ప్రారంభం

● సృజనాత్మకతకు ప్రోత్సాహం, సాంస్కృతిక వారసత్వం లేపాక్షి ధ్యేయం: హరి ప్రసాద్





**విజయవాడ,సెప్టెంబరు 8 (వార్తాప్రభ) :** "గాంధీ శిల్ప్ బజార్, లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీలు మా శిల్పకారుల ప్రతిభను గౌరవించే వేదికలు. ఇవి సృజనాత్మకతకు ప్రోత్సాహం ఇచ్చి, మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతున్నాయి" అని లేపాక్షి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. నగరంలోని అమ్మ కళ్యాణ మండపం ఆవరణలో సోమవారం ఆయన ప్రదర్శనను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొండపల్లి, ఎటికొప్పాక, కలంకారీ, తోలు బొమ్మల వంటి కళలకు గొప్ప చరిత్ర ఉందని, వాటికి ఆధునిక కాలంలో మరింత అవకాశాలు కల్పించటం ప్రభుత్వ ధర్మమని ఈ సందర్భంగా హరిప్రసాద్ అన్నారు. యాంత్రిక వస్తువులు ఆధిపత్యం చూపుతున్న ఈ కాలంలో, ఇలాంటి ప్రదర్శనలు శిల్పకారుల ప్రతిభను ప్రజల ముందుకు తెస్తాయని, యువతకు చేతిపని విలువ తెలియజేస్తాయని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 40మంది కంటే ఎక్కువ శిల్పకారులు, చేతి వృత్తి కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. లేపాక్షి హస్తకళల డిజైన్ పోటీలో కొండపల్లి, ఎటికొప్పాక, తోలు బొమ్మలు, వుడ్ కార్వింగ్, కలంకారీ వర్గాల్లో పోటీలు జరిగాయి. విజేతలకు బంగారం, వెండి, కాంస్య పతకాలతో పాటు రూ. 2.5 లక్షల నగదు బహుమతులు అందించనున్నారు. ఏపీహెచ్‌డీసీ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలు శిల్పకారుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారికి గుర్తింపు, మార్కెట్ అవకాశాలు, ఆర్థిక బలాన్ని అందజేస్తాయని అన్నారు. స్థానిక కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కళాకారులకు అభినందనలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# హఫీజ్ పేట డివిజన్ లోని సమస్యలను పరిష్కరించండి

**జి.హెచ్.ఎం.సి. డిప్యూటీ కమిషనర్ కు స్థానికులు, బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి ఓబిసి నేత బోయిన మహేష్ యాదవ్ విజ్ఞప్తి**







**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వివిధ సమస్యలపై చందానగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి బీజేపీ నాయకులు మరియు కాలనీ వాసులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మయంగా మారాయి అన్ని అన్నారు.ఎన్ని సార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు వచ్చి చూసి పోవడం తప్ప ఎక్కడ వేసిన గొంగడిల సమస్యలు అలాగే ఉన్నాయి అన్ని అన్నారు.ముఖ్యంగా శానిటేషన్ సమస్యలు చాలా అధ్వాన్నంగా ఉంది అన్ని అన్నారు.అలాగే హఫీజ్ పేట్ లోని స్మశానవాటిక స్థాపన జరిగి ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయిన కనీసం ఇప్పటి వరకు కూడా కొంత పనులు కూడా పూర్తి చేయలేకపోవడం సిగ్గు చేటు అన్ని అన్నారు. అలాగే ముఖ్యంగా డివిజన్ పరిధిలో వర్షాలు కురిసే ఇప్పటికి కొన్ని ప్రాంతాలు నీటిమయం అవుతున్నారు.ఆ ప్రాంతాల్లో అధికారులు,నాయకులు సమస్యలు ఉన్నప్పుడు చూసి పోవడంమే తప్ప ఇప్పటి వరకు ఎటువంటి సమస్యలను పరిష్కరించలేకపోవడం ఇటు అధికారులకు అటు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు.అలాగే మదీనాగూడ గ్రామంలో తెలంగాణలోని అతి పెద్ద పండుగ బతుకమ్మ ఈ పండుగలో ప్రతి సంవత్సరం మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య బతుకమ్మ నిమజ్జనం,మదీనాగూడ పరిధిలో అనేక చెరువులు ఉన్న ఎక్కడ కూడా నిమజ్జనం కొలను లేదు.అధికారులు ఈ సమస్యపై స్పందించి బతుకమ్మ వేయటానికి ఈల్ల చెరువులో కొలను నిర్మించాలని అన్నారు.ఈ యొక్క పై సమస్యలను అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్ ,సురేష్ కురుమ,శివ ముదిరాజ్,దేవేందర్ దాస్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానవుని అభివృద్ధి విద్య తోనే సాధ్యం

● తాడిబోయిన రామస్వామి యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలో గల న్యూ గుడ్ షెపర్డ్ చెవిట,మూగ హైస్కూల్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విద్యార్థిని,విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ (నోటు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్ళు, షార్ప్ నర్లు,ఎరేజర్లు మొదలగునవి) మరియు పండ్లు, బిస్కెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మానవుని సర్వతోముఖాభివృద్ధి కేవలం విద్య తోటే సాధ్యము అని అన్నారు.ప్రపంచంలో చాలా దేశాల వెనుకబాటు తనానికి కారణం నిరక్షరాస్యత అని భావించి యునెస్కో వారు తేదీ: 08-09-1967 నుండి అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రపంచమంతటా ఒక ప్రత్యేకమైన నినాదంతో నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరపు నినాదం 'డిజిటల్ యుగంలో అక్షరాస్యతను ప్రోత్సహించడం' దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం విద్య ప్రాథమిక హక్కుగా,వ్యక్తిగత,సామాజిక అభివృద్ధిలో కీలక భాగమే అని తెలియజేయడం అని అన్నారు.అక్షరాస్యత అనగా చదవడం,వ్రాయడం,అర్ధం చేసుకోవడం లాంటివి.ఈ కార్యక్రమం వ్యక్తిగత సాధికారత మరియు సామాజిక పురోగతికి మూల స్తంభం. ఇటీవలి కాలంలో సమాజంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి.విద్య, ఉపాధి మరియు అభివృద్ధి అవకాశాలకు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ఇంకా దూరంగానే ఉన్నారు. భారతదేశంలో మిజోరాం,త్రిపుర,లక్షద్వీప్,కేరళ మొదలైన రాష్ట్రాలు అక్షరాస్యతలో ముందంజలో ఉన్నాయి.బీహార్,అరుణాచల ప్రదేశ్, రాజస్తాన్ అట్టడుగున ఉన్నాయి.ప్రపంచంలోని దేశాలలో అండోరా దేశం 100% అక్షరాస్యతతో ఉంది.భారతదేశంలో అక్షరాస్యత నిష్పత్తి 80.9% ఉండగా అందులో పురుషులు 87.2%, మహిళలు 74.6% ఉన్నారు. ప్రపంచ జనాభాలో 86% మంది అక్షరాస్యులుగా ఉన్నారు.చదువుకు వయసుతో నిమిత్తము లేదు.భారతదేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వంతో పాటు పౌర సమాజం కూడా కృషి చేయాలి. అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెర్సి,అధ్యాపకులు శోభ,అంజలి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ,అమ్మయ్య చౌదరి,పాలం శ్రీను,విష్ణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద ఎప్పుడైనా, ఎవరికైనా సాయమే లక్ష్యం!!

● తండా ప్రజలే కుటుంబంగా జీవిస్తున్న నాయక్ ● ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే అసలైన ఆత్మసంతృప్తి ● బామ్లా నాయక్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్

**పెద్దపల్లి/ పాలకుర్తి: సెప్టెంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆపద ఎప్పుడైనా, ఎవరికైనా సాయమే లక్ష్యంగా, తండా ప్రజలే కుటుంబంగా జీవిస్తున్నారు నాయక్. నాయక్ అనే పదానికి పూర్తి నిదర్శనంగా నిలుస్తున్నారు. సేవా ప్రపంచంలో అత్యంత పారదర్శకంగా ప్రజలకు అండగా ఉంటున్నారు. అతనే బామ్లా నాయక్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్. తాజాగా సోమవారం తన తండాకు చెందిన పద్మ రెండు కిడ్నీలు పాడై చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంలోనే అసలైన ఆత్మసంతృప్తి దాగి ఉందని దానికి తగ్గట్టుగా ఎన్నో ఏళ్లుగా నిరుపేద యువతుల వివాహాలకు ఆర్థిక సహాయం, నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, ఫీజుల సహాయం, రోగులకు చికిత్స, ఇతరత్రా ఖర్చులు, తిండి గూడు లేని వాళ్లకు వసతులు ఏర్పాట్లు తదితర సహాయం చేస్తున్నటువంటి రాజు



నాయక్ నాయకులకే నాయక్ అని పలువురు ప్రశంసిస్తున్నారు.

# క్వార్టర్లు.. అద్దె.... కోట్ల బకాయిలు!!

● రెంట్ చెల్లించకుండా సంస్థకి పంగనామం పెడుతున్న జర్నలిస్ట్, లీడర్స్ ● వసూలు మరిచి సింగరేణిని నట్టేట ముంచుతున్న అధికారులు ● "ఆర్జీవన్"లో "అవుటర్స్"కే ప్రాధాన్యత ● ఏళ్ల తరబడిగా కిరాయి వసూలుపై నిర్లక్ష్యం ● మొండి బకాయి దారులకు స్పెషల్ కేటగిరి ఏలా? ● పెండింగ్ రెంట్లపై సీఎండి యాక్షన్ కోసం ఎదురుచూపులు







**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**క్వార్టర్లు.. అద్దె.... కోట్ల బకాయిలు ఈ పదాలు వింటుంటే సింగరేణి కార్మికుల కడుపు తరుక్కుపోతున్నది. కాయా కష్టం చేసి, రక్తాన్ని చెమటగా మార్చి నల్లబంగారు సింగరేణి కంపెనీని లాభాల బాటలో తీసుకు వస్తున్న కార్మికులకంటే కూడా ప్రైవేట్, ఔటర్స్ కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అధికారులు. అద్దె వసూలు అంశాన్ని పూర్తిగా మరిచిపోయి సింగరేణిని నట్టేట ముంచుతున్న అధికారుల భరతం పట్టాలని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. సంఘసేవ ఆధారంగా కొందరు జర్నలిస్టులకు, కార్మిక సంఘం నాయకులకు కొన్ని సంవత్సరాల క్రితం క్వార్టర్లు మంజూరు చేశారు. అయితే అందులో 90% పైగా అద్దె చెల్లించకుండా దర్జాగా ఆ క్వార్టర్లలో నివసిస్తూ కంపెనీకి పంగనామం పెడుతున్నారు. కనీసం వారి వద్ద నుంచి అద్దె వసూలు చేయాలని ఇంకిత జ్ఞానం లేకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని సంఘటనపై ఎన్నో పత్రికల్లో, టీవీలలో కథనాలు ప్రసారమైనప్పటికీ తగిన చర్యలు తీసుకోకుండా అలాంటి వారికి స్పెషల్ కేటగిరి ఏలా అని ప్రశ్నిస్తున్నారు. కంపెనీ సదుద్దేశంతో ఇచ్చినప్పటికీ అద్దె చెల్లించకుండా కంపెనీకి పంగనామం పెట్టే వారిపై తక్షణ చర్యలు తీసుకొని బకాయిలను ఒకేసారి వసూలు చేయాలని డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. కార్మికులపై తక్షణం స్పందించి చర్యలు తీసుకునే అధికారులు అవుటర్స్ కి మాత్రం ఎందుకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నారో? అసలు లొసుగు ఏమిటో? ఏమైనా చేతివాటం, దావతుల వాటం వల్లనో అని కార్మికులు, నాయకులు బహిరంగంగా కామెంట్లు చేయడం కొస మెరుపు. అన్ని విభాగాలను, అన్ని శాఖలను ప్రక్షాళన చేస్తున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ సంఘటనపై స్పందించి తక్షణమే అద్దె బకాయిలను వసూలు చేయించేలా చర్యలు తీసుకోవాలని, ఇలాగా పంగనామం పెట్టే వారిపైన న్యాయపరమైన చర్యలు సైతం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గురువు ప్రత్యక్ష దైవం!!

● విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉత్తములు ● తల్లిదండ్రుల తర్వాత స్థానం టీచరుదే ● డైరెక్టర్ జమున రవికుమార్





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** గురువు ప్రత్యక్ష దైవం అని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగండ్ల జమున రవికుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆ కళాశాల టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్, డైరెక్టర్ ఇరువురు మాట్లాడుతూ...... విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని, వారి ద్వారానే ఉత్తమ సమాజం తయారవుతుందని అన్నారు. విద్యార్థుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించి ఉపాధ్యాయులు పనిచేస్తారన్నారు. అటువంటి గురువుల సేవలను స్మరించుకోవడం, వారిని సత్కరించడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన ఉత్తమ అధ్యాపకుడు, మేధావి, పండితుడైన భారత తొలి ఉప రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినమైన సెప్టెంబర్ 5వ తేదీని ఆయన గౌరవార్థం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పాటలు పాడారు. డాన్సులు వేశారు. ప్రేక్షక పాత్ర పోషించిన విద్యార్థులు విజిల్స్ వేస్తూ, కేరింతలు కొడుతూ అభినందనలు తెలిపారు. తమ అభిమాన గురువులను సత్కరించుకున్నారు. ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, లెక్చరర్లు, అధిక సంఖ్యలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**




**కూకట్ పల్లి, సెప్టెంబర్8(వార్తప్రభ):** రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.గాంధీభవన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి డిక్లరేషన్ లోని అంశాలను ప్రభుత్వ అమలు చేస్తుండడం,టిపిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 15న కామారెడ్డిలో టిపిసిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు జన సమీకరణపై చర్చించారు.ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి పంపించినప్పటికీ ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడుతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,అధికార ప్రతినిధులు,ఉమ్మడి జిల్లాల ఇన్చార్జులు, అనుబంధ సంఘాల చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 8: (వార్తాప్రభ)** సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320 బి డిస్టిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యాయులను లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలు





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 8 (వారాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను 11రోజుల పాటు భక్తి శ్రద్దలతో నిర్వహిం చారు.అనంతరం వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శనివారం రాత్రి నిర్వహించన లడ్డూ వేలం పాటలో హనుమాన్ యూత్ లడ్డూను కుమ్మరి కైతాపూరం శ్రీశైలం రూ.6 లక్షల 30 వేల రూపాయలకు దక్కించుకుని రికార్డ్ బ్రేక్ సృష్టించారు.ఈ సందర్భంగా హనుమాన్ యూత్ సభ్యులు కుమ్మరి కైతాపూరం శ్రీశైలంని అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వినాయకులను ఊరేగింపు నిర్వహించి కోనేరులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ,తలారి వినోద్ ముదిరాజ్,సూర్యం ,దేవేందర్,రాజు, సంతోష్,సుధాకర్,శివ,ఫిష్ వెంకట్, కుమ్మరి రాజు,శేఖర్,ప్రవీణ్, రంజిత్, ఆదిత్య మెడికల్స్ చింటూ,కుమ్మరి వీరేష్,మునిగొండ రవి,విక్రమ్, శేఖర్,రాజు సురేష్,బాలు,రాము ,నరేష్ కాంబ్లీ,నాగరాజ్, భరత్,మహేష్,నారాయణ, హనుమాన్ యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు,పిల్లలు,మహిళలు,భక్తులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీస్తాం!!

**సెప్టెంబర్ 13న స్టేట్ లెవెల్ స్విమ్మింగ్ కాంపిటీషన్**

**ట్రై తలాన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టైసన్ శ్రీనివాస్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా సెప్టెంబర్ 13వ తేదీన హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ "స్విమ్మింగ్ పూల్"లో స్టేట్ లెవెల్ స్విమ్మింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ట్రై తలాన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టైసన్ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. 13 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు వారు సబ్ జూనియర్స్ గా, 15 సంవత్సరాల పై నుండి 18 సంవత్సరాల లోపు వారు జూనియర్స్ గా పరిగణిస్తూ.... సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు 500 రూపాయలని ఇతరత్రా వివరాలకై 9491104610 నంబర్లో సంప్రదించాలని సూచించారు.